# నేటిధాత్రి

నిష్పక్షపాత వార్తల నిజరూపం

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

ఆదివారం 19-05-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 42 రూ॥ 6.00










మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888


# పీసిసి పీఠంపై పీటముడి?

- అద్దంకికి అవకాశం వచ్చేనా!
- మళ్ళీ అడ్డుపడతారా!
- అద్దంకి పెత్తనం అంగీకరిస్తారా!
- సీతక్కకు ఇస్తారా?
- మంత్రిగా కూడా కొనసాగిస్తారా?
- జగ్గారెడ్డి ఊరుకుంటాడా!
- తన కల నిజం చేసుకుంటాడా?
- హనుమంతన్నకు మరోసారి అవకాశం వచ్చేనా!
- సీఎం. చెప్పిన వారికిస్తారా!
- సామాజిక న్యాయం పాటిస్తారా?
- మాదిగలకు ప్రాధాన్యతనిస్తారా?
- బీసీని పిసిసి చేస్తారా!
- అందరూ హేమా.. హేమీలే!
- ఎంపిక కొంచెం కష్టమే.

**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణ కొత్తపిసిసి సారధి ఎవరు? ఇప్పుడు తెలంగాణ రాజకీయ వర్గాలలో మొదలైన చర్చ. పార్లమెంటు ఎన్నికలు పూర్తయిన వెంటనే ఈ రచ్చ మొదలైంది. గత సంప్రదాయాలకు అనుగుణంగా అధిష్టానం పిపిసిని ప్రకటిస్తుందా? లేక కొత్త ఫార్ములా అనుసరిస్తుందా? అన్నదానిపై కూడా విస్తృతంగా చర్చ జరుగుతోంది. గతంలో వున్న పరిస్థితులు వేరు. ఇప్పుడు తెలంగాణ రాజకీయాలు వేరు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అడింది ఆట, పాడింది పాటగా వుండేది. అప్పుడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులను జాతీయ నాయకులు తోలు బొమ్మల్లా ఆడించేవారు. ఎందుకంటే అప్పట్లో బలమైన జాతీయ పార్టీ కాంగ్రెస్ ఒక్కటే. బిజేపి ఎంత పెరిగినా సరిగ్గా పదేళ్ల క్రితం వరకు కాంగ్రెస్‌కు పూర్తి స్ధాయి ప్రత్యామ్నాయం కాదు. కాని ఇప్పుడు కాంగ్రెస్ ఫార్టీ తారుమారైంది. గతంలో బిజేపికి వున్న బలం కూడా ఇప్పుడు జాతీయ స్ధాయిలో కాంగ్రెస్‌కు లేదు. రాష్ట్ర స్ధాయి నాయకుల బెదిరింపులు కూడా పనిచేస్తున్నాయి. అప్పట్లో ఏ నాయకుడైనా తోక జాడిస్తే కత్తిరించే వాళ్లు. ఇప్పుడు తోక జాడించేవారికే ప్రాధాన్యతనిస్తున్నారు. సరిగ్గా ఓ ఇరవై ఏళ్ల క్రితం వరకు కేంద్రం నుంచి ఎవరు పంపిస్తే వాళ్లే పిసిసి. అధ్యక్షుడు. అలా వచ్చిన వారిలో కేశవరావు, ఎం. సత్యనారాయణ లాంటి వాళ్లున్నారు. ఎం. సత్యనారాయణ పిపిసి. అధ్యక్షుడు అయ్యేదాకా చాలా మందికి తెలియదు. అలా సీల్డ్ కవర్‌లో వచ్చేవారు. పైగా రాష్ట్రంలో రెండు మూడు గ్రూపులను కాంగ్రెస్ అదిష్టామనే ప్రోత్సహించేది. కాంగ్రెస్‌ను రెండు, మూడు గ్రూపులుగా విభజించి ప్రోత్సహిస్తూ వుండేది. దాంతో రాష్ట్రంలో వాళ్లంతా ఒకరి మీద ఒకరు దుమ్మెత్తిపోసుకునేవారు. అలా రాజకీయాల్లో కాంగ్రెస్ తప్ప మరో చర్చ వుండకపోయేది. వైఎస్ రాజశేఖరరెడ్డి సిఎల్పీ నాయకుడగా వున్నప్పుడు ఆయనకు ప్రధాన పోటీదారు లాంటి డి. శ్రీనివాస్‌ను పిసిసి. అధ్యక్షుడిని చేశారు. ఇలా రెండు స్ట్రాంగ్ గ్రూపులు వుండేవి. కాని ఇప్పుడు ఆ పరిస్ధితి వుండదు. అసలు దేశంలోనే కాంగ్రెస్ గ్రాఫ్ మరింత పడిపోతూ వస్తోంది. ఒకవేళ కేంద్రంలో ఈసారి కాంగ్రెస్ పవర్ పెరిగితే , రాష్ట్ర నాయకులు చెప్పినట్లే డిల్లీ పెద్దలు వినాల్సివస్తుంది. అందువల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించిన వ్యక్తికే పిపిసి వస్తుందా? లేక ఇతర నాయకుల ఒత్తిడితో మరో శిభిరం ఏర్పాటౌతుందా? అన్నది త్వరలోనే తేలిపోనున్నది. అయితే ఆశావహులు మాత్రం చాలా మంది వున్నారు. ఇప్పటి వరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జోడు పదవులను నిర్వహిస్తున్నారు.

## ఇక పాలనపై పూర్తి స్థాయి దృష్టిపెట్టాల్సిన అవసరం వుంది.

అంతే కాకుండా పార్టీని పటిష్టం చేయాల్సివుంది. అందువల్ల అటు పాలన, ఇటు పార్టీ రెండు ఏక కాలంలో చూసుకోవడం కుదరదు. పదేళ్ల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ప్రజలు కూడా రేవంత్ సర్కార్ మీద పెద్దఎత్తున ఆశలుపెట్టుకున్నారు. ఇక జూన్ నెలలోనే స్ధానిక సంస్ధల ఎన్నికలు కూడా జరగనున్నాయి. వాటిలో కూడా కాంగ్రెస్ పార్టీ గట్కెక్కాంటే, మెజార్టీ స్ధానిక సంస్ధలను దక్కించుకోవాలంటే పార్టీ మరింత బలోపేతం కావడం ఎంతో ముఖ్యం. అందువల్ల ఎంత త్వరగా పిసిసి పీట ముడి వీడితే పార్టీకి అంత మేలు. పిపిసి. అధ్యక్షపదవి, సిఎల్పీ అనేది పార్టీకి జోడెద్దుల లాంటి పదవులు. ఈ రెండు పదవులు ఎంత సమన్వయంతో పనిచేస్తేనే ప్రభుత్వం సజావుగా సాగుతుంది. పార్టీ కూడా పటిష్టంగా వుంటుంది. అందువల్ల పిసిసి. అధ్యక్ష పదవి ఎవరిని వరిస్తుందన్నదానిపై పెద్దఎత్తున చర్చ మొదలైంది. సహజంగా ముఖ్యమంత్రి ఎవరు వుంటే వారికి అనుకూలమైన వ్యక్తినే పిపిసి. అధ్యక్షుడిని చేస్తేనే పార్టీ, ప్రభుత్వం రెండూ మనుగడ సాగిస్తాయి. లేకుంటే లుకలుకలు మొదలౌతాయి. అందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సొంత సోదరిగా భావించే సీతక్కను పిసిసి అధ్యక్షపదవికి ఎంపిక చేసే అవకాశం వుందన్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఆమె ఇప్పటికే మంత్రిగా వున్నారు. అయినా పిసిసి. పదవి ఇవ్వడానికి ఎలాంటి అభ్యంతరం వుండకపోవచ్చు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేసిన బొత్స సత్యనారాయణ రెండు పదవులు నిర్వహించారు. అలాగే ఇప్పుడు కూడా సీతక్కను మంత్రి పదవిలో కొనసాగిస్తూనే, పిపిసి అధ్యక్షపదవి ఇస్తారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఒక వేళ సీతక్క కాదంటే, అద్దంకి దయకర్‌కు ఆ పదవి ఇచ్చేందుకు కూడ సిఎం. రేవంత్‌రెడ్డి అనుకూలంగా వున్నట్లు చెబుతున్నారు. ఈ మధ్య సిద్దిపేటలో జరిగిన రోడ్‌షోలో ప్రజలు నుంచి అద్దంకి పదవి మీద నేరుగా డిమాండ్ వినిపించింది. ఆ సమయంలో రేవంత్‌రెడ్డి కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. నా తర్వాత స్ధానం అద్దంకిదే అని చెప్పడం జరిగింది. అంటే పార్టీలో తనతో సమానమైన పాత్ర ఇవ్వాలంటే, పిసిసి. అధ్యక్షుడిని చేయాల్సివుంటుంది. ఇప్పటికే ఆయనకు అనేక అవకాశాలు వచ్చినట్లే వచ్చి చేజారిపోయాయి. ఇక ఇప్పుడు మిగిలింది కేవలం పిపిసి. అధ్యక్ష పదవి మాత్రమే వుంది. అది కచ్చితంగా అద్దంకికే దక్కే సూచనలు కనిపిస్తున్నాయి. కాకపోతే పార్లమెంటు ఎన్నికల్లో మాదిగలకు అన్యాయం జరిగిందన్న వార్తలు వున్నాయి.

## మాలలకు కాంగ్రెస్‌లో ఎక్కువ ప్రాధాన్యత పెరుగుతోందన్న విమర్శ వుంది.

అది ఇప్పుడు కూడా అద్దంకికి అడ్డంకిగా మారుతుందా? పిపిసి. వరిస్తుందా? అన్నదానిపై విపరీతమైన చర్చ జరుగుతోంది. ఇక పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం నుంచి పోటీ చేస్తానంటూ అనేక వేధికల మీద తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన తెలంగాణ కాంగ్రెస్‌కు పెద్ద దిక్కైన హనుమంతరావు కూడా పోటీలో వున్నట్టు సమాచారం. గతంలో కూడా హనుమంతరావు పిసిసి. అధ్యక్షపదవి చేపట్టిన అనుభవం వుంది. పైగా గాంధీ కుటుంబానికి అత్యంత విదేయత కల్గిన నాయకుడు. ఎమ్మెల్యేగా, ఎంపిగా ఎలాంటి అవకాశం ఇటీవల కాలంలో దక్కలేదు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయనకు రెండు సార్లు రాజ్యసభ దక్కింది. తెలంగాణ వచ్చిన తర్వాత ఎంతో మంది కాంగ్రెస్‌నేతుల పార్టీ మారినా, ఆయన పార్టీ కోసమే పనిచేశారు. పార్టీలోనే వున్నారు. రేవంత్ రెడ్డి పిసిసి. అధ్యక్షుడు అయిన సందర్భంలో కూడా తాను పోటీలో వున్నానని ప్రకటించి సంచలనం సృష్టించాడు. ఆయనైతే అన్ని వర్గాలను కలుపుకుపోతాడన్న నమ్మకం వుంది. కాని వయసు రిత్యా ఆయనను ఇచ్చే అవకాశం వుందా? లేదా? అన్నది చెప్పడం కష్టం. ఇదిలా వుంటే పిసిసి. వర్కింగ్ ప్రెసిడెంటుగా వున్న జగ్గారెడ్డి కూడా పిపిసి. రేస్‌లో వుండేందుకు అవకాశం వుంది. కాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ సామాజిక వర్గం నుంచి ప్రాతినిధ్యం వుంది. పిపిసి. కూడా అదే సామాజిక వర్గానికి కేటాయిస్తే బిసిలనుంచి పెద్దఎత్తున నిరసనలు ఎదురయ్యే అవకాశాలు లేకపోలేదు. అందువల్ల రాహల్‌గాంధీకి సన్నిహితుడైన మధుయాష్కీ గౌడ్‌కు పిపిసి. ఇస్తారేమో అన్న చర్చ కూడా సాగుతోంది. అయితే ఆయన తెలంగాణ తెలంగాణ ఉద్యమకారుడు. తెలంగాణ కోసం కొట్లాడిన నాయకుడు. బిఆర్‌ఎస్‌ను ఎదుర్కొన్న నాయకుడు. ఒక దశలో రేవంత్‌తో సఖ్యత కనబర్చిన మధుయాష్కీ గౌడ్ తర్వాత ఆయనకు దూరమయ్యాడు. అంతే కాకుండా రేవంత్ రెడ్డికి అనుకూలమైన నాయకులకే పిపిసి. దక్కనుంది. అందులో అద్దంకికా...లేక సీతక్కకా...అన్నది తేలాల్సివుంది...ఇప్పుడున్న పరిస్ధితుల్లో రేవంత్‌రెడ్డికి అనుకూలమైన నాయకుడిని ఎందపిక చేసే అవకాశమే వుందన్న వార్తలు వస్తున్న నేపథ్యంలో, కాంగ్రెస్‌కు మెజార్టీసీట్లు రాకపోతే మాత్రం లుకలుకలు మొదలౌతాయని చెప్పడంలో సందేహం లేదు. పిపిసి. పదవి అనేది ఎప్పుడూ డిమాండ్ వున్న పదవే. అందుకే రేవంత్‌రెడ్డి పిసిసి కాకముందు నేనున్నాంటే, నేనున్నానని ఎంతో మంది నాయకులు ప్రకటించుకున్నారు. నాకేం తక్కువ అన్నారు. రేవంత్ రెడ్డి ఎవరు? అని కూడా కొందరు ప్రశ్నించారు. జగ్గారెడ్డి అప్పట్లో రేవంత్‌మీద పదేపదే అగ్గిమీద గుగ్గిలమయ్యేవారు. జగ్గారెడ్డి ఓడిపోయి, సైలెంట్ అయ్యాడే గాని, సంగారెడ్డిలో గెలిస్తే ఆయన హవా మరో రకంగా వుండేది. అయితే తనకు పిపిసి. కావాలని పట్టుబట్టే అవకాశం లేకపోలేదు. సామాజిక సమీకరణాలే జగ్గారెడ్డి ఆశలను దెబ్బతీయొచ్చు. చూద్దాం...ఎవరిదిపై చేయి అవుతుందో అన్నదే ఇప్పుడు హాట్‌టాపిక్.

# నేటిధాత్రి
నిష్పక్షపాతమైన వార్తల నిజరూపం
వసంతాల అక్షరోద్యమం
20 YEARS ANNIVERSARY
TELUGU DAILY


ఆదివారం 19-05-2024 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 42 రూ॥ 6.00










# అక్రమార్కులకు అండ... పేదలకు పన్నుల గుదిబండ!

## దోచుకునేవారికి దన్ను... పేదలకు పన్ను!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘువేంద్రరావు
9063524196, 9908658888


- పేదలకు సాయం చేయాలంటే ప్రజల మీదే పన్నులు వేయాలి.
- పిడికెడు మంది పెద్దల చేతుల్లోనే సంపద.
- అక్రమ వ్యాపారులకు కొమ్ము కాస్తారు.
- పేదల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తారు.
- ఇంటి పన్ను కట్టలేదని చావు డప్పు మోగిస్తారు.
- రైతు రుణం చెల్లించలేదని తలుపు చెక్కలు తీసుకెళ్తారు.
- వ్యాపారులు పన్నులు కట్టకపోతే బ్రతిమిలాడుకుంటారు.
- మా వల్ల కాదని చేతులెత్తేస్తే రాయితీలిస్తారు.
- రుణాలు కూడా మాఫీ చేస్తారు.
- పార్టీలకు ఫండ్ ఇస్తే వదిలేస్తారు.
- సంక్షేమం పేరుతో పిడికెడు పథకాలు.
- వ్యాపారులకు కోట్లలో సంతర్పణలు.
- అక్రమ మైనింగ్‌లో బకాయిలు వసూలు చేయరు.
- హడావుడి పేరుతో ఐఏఎస్‌లను మార్చుతారు.
- అవినీతి పరులను వదిలేస్తారు.

## ఏ పాలకులైనా ఇంతే...ఏ చరిత్ర చూసినా అంతే?

హైదరాబాద్,నేటిధాత్రి:

పేదలకు సాయపడాలంటే ప్రభుత్వాలు పన్నులే పెంచాలా... పేదలను ముక్కుపిండి పన్నులు వసూలు చేసి పేదలకు సాయపడాలా? ఇదెక్కడి లాజిక్కో ఏ నాయకుడు చెప్పడు. ఇది తప్పని చెప్పే ఏ ఎకనామిస్టు మాట ఏ పార్టీ వినదు. తాజాగా రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ చేయాలంటే ఏంచేయాలన్నదానిపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రైతులను రుణ విముక్తి చేయడం అన్నది మంచి పని. కాని దాని సాధ్యాసాధ్యాలను ముందు పరిశీలించలేదు. అందుకు అధ్యయనం జరగలేదు. ఎన్నికల్లో గట్టెక్కాంటే ఏదో ఒకటి చెప్పాలి. అధికారంలోకి వచ్చాక అధికారులను ఆదేశించాలి. సమీక్ష సమావేశాలలో సూచనలు కోరాలి..ఇదే రాజకీయ పార్టీలు పాలకులై సాధిస్తున్న విజయాలు...ఏ అదికారైనా రాష్ట్ర ప్రభుత్వం చెప్పే పని చేసేందుకు పన్నుల మార్గం తప్ప మరో మార్గం వారు చెప్పలేరు. సాద్యం కాదు. పాలకులు ఏ పని చేయాలన్నా నిదులు కావాలి. అవి సమకూర్చుకోవాలి. అందుకు యంత్రాంగం ముందుకు కదలాలి. ఇంతవరకు బాగానే వుంది. కాని రైతు రుణమాఫీ కోసం మళ్లీ ప్రజల మీదే పన్నుల బారం మోపడం వల్ల నష్టం తిరిగి ప్రజలకే అన్నది మర్చిపోతున్నారు. రాష్ట్రంలో భూముల ధరలు పెంచాలి. సంపద వృద్ధి కావాలి. కావాలి ప్రజల స్థిరాస్థుల విలువ పెరగాలి. అదే సమయంలో భూముల ధరలు సామాన్యులకు అందుబాటులో వుండాలి. ప్రస్తుత పరిస్థితుల్లో పేదలు గ్రామీణ ప్రాంతాలలో కూడా వంద గజాల స్థలం కొనుగోలు చేసుకునే స్థితిలో లేరు. దాని వల్ల సామాన్యుడు మరింత ఇబ్బందుల్లోకి నెట్టేయబడతాడు. పల్లెల్లో కూడా సరైన గూడు ఎంతో మంది అవస్థలు పడుతున్నారు. అలాంటిది పట్టణాలలో సామాన్యుడి నివాసం కలగానే మారిపోయింది. పల్లెల్లో ఎకరాలు అమ్ముకున్న పట్టణాల్లో వంద గజాలు దొరికే పరిస్థితి లేదు. ముఖ్యంగా హైదరాబాద్‌లో కొన్ని చోట్ల ఎకరం వంద కోట్లు ధర పలుకడం అంటే రాష్ట్ర వృద్ధి సూచి కాదు. అది తిరోగమనం వైపు అడుగులు. ధరల పెరుగదల ఇండెక్స్‌లో చూపించుకునే సూచికలాగా మారింది. దాని వల్ల ద్రవ్యోల్భనం పెరుగుతుంది. సందప కొన్నివర్గాల చేతిలో కేంద్రీకృతమౌతుంది. సమాజంలో అసమానతలు పెరిగిపోతాయి. అది సమాజానికి ఎప్పుడూ మంచిది కాదు. ఏ పాలకులు నిర్ణయం తీసుకున్నా దీర్ఘకాలిక ప్రయోజనాలు చేపట్టాలే గాని, తాత్కాలిక అవసరాల పేరుతో ధరలు పెంచి చేతులు దులుపుకుంటే, పేదలు అవస్థలు ఎదుర్కొవాల్సివుంటుంది. నిజానికి ప్రభుత్వాలను మోసం చేస్తూ, పన్నులు ఎగ్గొడుతున్న వ్యాపారులు కొన్ని వేల మంది వున్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకొని చేతులెత్తేస్తున్నవారు ఎంతోమంది వున్నారు.

### వ్యాపారాల పేరుతో వందల కోట్ల రుణాలు తీసుకొని విదేశాలకు పారిపోయిన వారున్నారు.

వారిని ఏ ప్రభుత్వం పట్టించుకోదు. కాని పేదల మీద పన్నుల భారం మోపి, నడ్డి విరస్తుంటారు. కోవిడ్ సమయంలో పారిశ్రామిక వేత్తలకు కేంద్ర ప్రభుత్వం 16లక్షల కోట్ల రూపాయల రద్దు చేసింది. కాని అదే సామాన్య రైతుకు ప్రభుత్వ ఆదేశాలు లేకుండా రుణాలు ఇవ్వదు. ప్రభుత్వం రుణ మాఫీ చేస్తే తప్ప రైతుకు గత్యంతరం లేదు. మధ్యలో రైతులను బ్యాంకులు పెట్టే ఇబ్బందులు అంతా ఇంతా కాదు. రైతులు రుణాలు చెల్లించడం లేదని తలుపు చెక్కలు తీసుకెళ్లిన ఘటనలు దేశంలో కోకోల్లలున్నాయి. అంతెందుకు ఇటీవల తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లో బ్యాంకర్లు రైతులకు నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వం రుణ మాఫీ చేస్తుందని చెప్పినా, మాకు సంబంధం లేదని రైతులను బెదిరించారు. ఇక ఇంటి పన్నులు కట్టడం లేదని మున్సిపల్ శాఖ చావు డప్పులు కొట్టడం చూస్తూనే వుంటాం. అంటే ప్రభుత్వాల పెత్తనాలన్నీ పేదల మీదనే...అదే వ్యాపారుల జోలికి అధికారులు వెళ్లగలరా? అక్రమార్కులుగా గుర్తించి వారి నుంచి వసూలు చేయగలరా? అలా పాలకులకు చిత్తశుద్ధి వుంటే తెలంగాణలో మైనింగ్ వ్యాపారాల్లో వసూలు కాని పన్నులు కొన్ని వేల కోట్లలో వున్నాయి. వారి నుంచి ఇప్పటికిప్పుడు వసూలు చేసినా కొన్ని వందల కోట్లు ప్రభుత్వానికి సమకూరుతాయి. తెలంగాణలో మైనింగ్ వ్యాపారంలో ముందువరుసలోవుంది. ముఖ్యంగా ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో మైనింగ్ వ్యాపారం కొన్ని వేల కోట్లలో జరుగుతుంది. అదే సమయంలో ఏటా కొన్ని వేల కోట్ల రూపాయల ఇసుక వ్యాపారం జరుగుతుంది. వీటి ద్వారా ఆదాయం పొందుతున్న ఎంతోమంది వ్యాపారులు ఏటా వేల కోట్లు ఆర్జిస్తున్నారు. పన్నులు ఎగ్గొడుతున్నారు. ఆ బకాయిలు ఏ పాలకులు వసూలు చేయరు. ఎందుకంటే అందులో వున్న వాళ్లంతా రాజకీయ నాయకులు. వివిధ పార్టీలలో ప్రముఖులు. రాజకీయ నాయకులు వ్యాపారాలు చేయొద్దని కాదు. కాని వాళ్లు ఆదర్శంగా వుండాలి. కాని వాళ్లే వ్యవస్థలను మేనేజ్ చేసుకుంటున్నారు. పార్టీలు మారినప్పుడుల్లా కండువాలు మార్చుకుంటున్నారు. నిర్ణాయాక శక్తులుగా మారుతున్నారు. పన్నులు ఎగ్గొడుతున్నారు. వారి నుంచి పన్నులు వసూలు చేయడానికి పాలకులు ఇష్టపడరు. ఇదిలా వుంటే ఉద్యోగుల అవినీతి కూడా విపరీతంగా పెరిగిపోయింది. ముఖ్యంగా రిజిస్ట్రేషన్ శాఖలో పనిచేసే చిన్న చిన్న ఉద్యోగులు కూడా కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారు.

### ఇక రెవిన్యూ వ్యవస్ద గురించి ఎంత తక్కువ చెబితే అంత మంచింది.

ఇలా వ్యవస్దలను భ్రష్టుపట్టిస్తున్నవారిని వదిలేస్తున్నారు. ట్రాన్స్‌ఫర్ల పేరుతో వారి అవినీతిని తుడిచేస్తున్నారు. ఇంక్రిమెంట్లు కట్ చేస్తున్నామని చెప్పి చేతులు దులుపుకుంటున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్నత స్థానాల్లో వున్న ఎంతో మంది అధికారుల ఆస్ధులు కొన్ని వందల రెట్లు పెరిగాయి. ఇటీవల పట్టుబడిన వారి ఆస్థుల విలువ చూస్తూ కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. ఒక్క హెచ్‌ఎండియే అధికారి బాలకృష్ణ ఆస్దులే వందల కోట్లు వున్నాయంటే ఉద్యోగికి అన్ని ఆస్ధులు సాధ్యమా? పట్టుబడుతున్న రెవిన్యూ అదికారుల ఆస్దులు కోట్లలో ఎలా వుంటున్నాయి. రిజిస్ట్రేషన్ శాఖలో ఉద్యోగులు ఆస్దులు ఎందుకు పెరుగుతున్నాయి. అంటే లోపం పాలకుల్లో వుంది. అదికారుల అవినీతిని అరికట్టలేరు. వ్యాపారుల అక్రమాస్థుల జోలికి వెళ్లలేరు. ఆఖరుకు ప్రజా సేవలో అంత్యంత ముఖ్యమైన వైద్యశాఖలో కూడా విపరీతమైన అవినీతి ఎందుకు జరుగుతోంది. పేదల ప్రాణాలను నిలబెట్టాల్సిన శాఖలో కూడా వందల కోట్లు ఎలా సంపాదించుకుంటున్నారు. పేదల జీవితాలతో ఎలా ఆటాడుకుంటున్నారు. ఆసుపత్రుల పేరుతో ప్రజల ప్రాణాలను నిలువునా దోచేస్తున్న ఆసుపత్రులపై నియంత్రణ ఏది? నిఘా ఏది? వారి నుంచి వసూలు చేసిన సొమ్మేది. వారికి అండగా వుంటున్న వారి ఆస్ధుల చిట్టా ఏది? ఇలా చెప్పుకుంటూ పోతే ఏ శాఖ చూసినా ఏమున్నది గర్వకారణం అన్నట్లుగానే వుది. మరి ఇలాంటి సందర్భంలో ఉన్నతాధికారుల స్ధాన చలనాలు పరిష్కారం కాదు. వ్యవస్థలను మాయ చేస్తున్న, మభ్యపెడుతున్న, మోసం చేస్తూ, అక్రమంగా కోట్లు కూడబెట్టుకుంటున్నవారి నుంచి వారు చెల్లించాల్సిన న్యాయబద్దమైన పన్నులనే వసూలు చేయండి. అప్పుడు ఏ సామాన్యుడిని మీద పన్నులు వేయాల్సిన అవసరం రాదు. ప్రజలకు సంక్షేమ పథకాలపేరుతో ప్రభుత్వ భూములు అమ్ముకుంటూ పోతే, భవిష్యత్తులో ప్రభుత్వ బడి నిర్మాణం చేయడానికి స్థలం వుండదు. ఒక ఆసుపత్రి కావాల్సిన భూమి కూడా మిగలదు. ఇప్పుడు సంక్షేమం పేరుతో సంతర్పణలు చేసుకంటూ పోతే భవిష్యత్తు తరాలు అరిగోస పడుతాయి. రైతు రుణమాఫీ పేరుతో ప్రభుత్వం ఆదాయా మార్గాలు వెకడం కోసం మళ్లీ ప్రలజ మీదే భారం వేయడాన్ని స్వాగతించరు. ప్రభుత్వం మీద వ్యతిరేకత పెరుగుతుంది. గత ప్రభుత్వం రుణమాఫీ కోసం చాల సమయం తీసుకున్నది. ప్రతిపక్షాల ట్రాప్‌లో పడి, ఇప్పటికిప్పుడు రైతులను సంతృప్తి పర్చాలన్న ఆలోచనతో మరిన్ని సమస్యలు తెచ్చుకోవద్దు. ప్రతిపక్షాలన్న తర్వాత ప్రశ్నిస్తూనే వుంటాయి. పాలకులను ప్రజల ముందు దోషులుగా నిలబెట్టాలనే చూస్తాయి. అందుకోసం తొందరొద్దు...ప్రజల మీద బారం వద్దు. ఇది సగటు తెలంగాణ వాది సూచన.

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY








ఆదివారం 19-05-2024 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 42 రూ॥ 6.00




## కేబినేట్ భేటీకి ఈసీ

# అనుమతి నిరాకరణ

### ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రభావం ఉంటుందని వెల్లడి

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణ కేబినెట్ సమావేశానికి కేంద్ర ఎన్నికల సంఘం బ్రేక్ వేసింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం సాయంత్రం కేబినెట్ భేటీ కానుందని రెండు రోజుల క్రితం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏపీ, తెలంగాణ మధ్య విభజన వివాదాలు, రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లపై చర్చించేందుకు మంత్రి మండలి సమావేశం కావాలని నిర్ణయించింది. అయితే, ఓ వైపు లోక్ సభ ఎన్నికల కోడ్, మరోవైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పక్రియ సాగుతోన్న నేపథ్యంలో ఈసీ కేబినెట్ భేటీకి అనుమతి నిరాకరించింది. ఎమ్మెల్సీ ఎన్నికను ప్రభావితం చేసే అవకాశం ఉందంటూ ఎన్నికల సంఘం పేర్కొంది. ఈ నెల 27న ఖమ్మం – వరంగల్ – నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంబంధించిన పోలింగ్ జరగనుంది. అటు, లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు జూన్ 4న జరగనుంది. అనంతరం ఓట్ల లెక్కింపు ముగియనుంది. ఈ క్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికను దృష్టిలో పెట్టుకుని కేబినేట్ భేటీకి అనుమతి నిరాకరించింది.


## తెలంగాణకు కావలసింది అధికార స్వరాలు కాదు..

# ధిక్కార స్వరాలు



- ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వం కలిగిన రాకేష్ రెడ్డి
- నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాడు..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణకు కావలసింది అధికార స్వరాలు కాదు.. ధిక్కార స్వరాలు.. ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఖమ్మం – వరంగల్ – నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ కేటీఆర్ ట్వీట్ చేశారు.
బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి హన్మకొండ జిల్లాలోని ఒక మారుమూల గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. ప్రతిష్టాత్మక బిట్స్ పిలానిలో విద్యాభ్యాసం చేశారు. మేనేజ్‌మెంట్, ఎకనామిక్స్‌లో డ్యూయల్ మాస్టర్స్ డిగ్రీ పొందారు. అమెరికాలో ఏడేళ్ల పాటు పలు అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగం చేసిన రాకేష్ రెడ్డి..
ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారని కేటీఆర్ తెలిపారు.



**ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వం కలిగిన రాకేష్ రెడ్డి..**

6లో



## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ఇంత అక్కసా

### మోడీ వ్యాఖ్యలపై మండిపడ్డ పొన్నం

**హైదరాబాద్, నేటిధాత్రి :**
మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేయడాన్ని ప్రధాని నరేంద్ర మోడీ జీర్ణించుకోలేకపోతున్నారని రాష్ట్ర రవాణా,

6లో

## రైతుల పట్ల సానుకూల నిర్ణయాలు తీసుకోవాలి

### బోయినపల్లి వినోద్ కుమార్

**హైదరాబాద్ , నేటిధాత్రి :**
సీఎం రేవంత్ రెడ్డి రైతుల పట్ల సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నట్లు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు.
రైతుబంధు పథకం గురించి చర్చించాలి. ప్రధానితో సహా చాలా మంది రైతుబంధు పథకాన్ని స్వాగతించారు. పీఎం కిసాన్ పథకానికి స్ఫూర్తి రైతుబంధు అని పేర్కొన్నారు. పంట కోతల తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుబంధు

6లో






## ఓటర్లను రెచ్చగొడుతున్న మోడీ

- బుల్‌డోజర్లు మావద్ద అయితే లేవు
- రెగ్గొట్టేవారిపై ఇసి చర్యలు తీసుకోవాలి
- ఇండియా కూటమి చట్టబద్ధంగా పాలిస్తుంది
- ముంబైలో ఉమ్మడి మీడియా సమావేశంలో ఖర్గే

**ముంబై, నేటిధాత్రి :**
లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓటర్లను రెచ్చగొడుతున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు

6లో

## బలమైన ప్రభుత్వంతోనే

# శత్రుదేశాలకు వణుకు

- అప్పుడే మనవైపు కన్నెత్తి చూడాలంటే ఆలోచిస్తారు
- అయోధ్య, కాశ్మీర్ సమస్యలను పరిష్కరించాం
- అధికారం కోసం కాంగ్రెస్ ఆచరణసాధ్యం కాని హామీలు
- అవి అమలు చేస్తే దేశం దివాళా తీయడం ఖాయం
- పదేళ్లలో మా లక్ష్యం ఎంత బలంగా ఉందో చాటాం
- అంబాలా, ముంబై ప్రచారంలో ప్రధాని మోడీ



**అంబాలా/ముంబై, నేటిధాత్రి :**
కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉండాల్సిన అవసరాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీనొక్కిచెప్పారు. కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉంటే శత్రువు మనపై ఏది చేయాలన్నా ఒకటికి వంద సార్లు ఆలోచిస్తాడని అన్నారు. ఎన్నికల ఘట్టం చివరిదశకు చేరుకుంటున్న వేళ ప్రధాని మోడీ ప్రచారంలో దూసుకుపోతున్నారు. హర్యానాలోని అంబాలో జరిగిన

6లో

## మెదక్ అభ్యర్థి వెకట్రామిరెడ్డిని

# అరెస్ట్ చేయాలి

### డీజీపీని కలిసి కోరిన రఘునందన్ రావు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వెంకట్ రామిరెడ్డిని అరెస్ట్ చేయాలని బీజేపీ నేత రఘునందన్ రావు అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో వెంకట్ రామిరెడ్డి పాత్ర ఉందని మాజీ డీసీపీ రాధాకిషన్ రావు స్టేట్ మెంట్



## ఫైర్ క్రాకర్ రేవంత్ రెడ్డి

### సోషల్ మీడియాలో రామ్‌గోపాల్ వర్మ కామెంట్

**హైదరాబాద్, నేటిధాత్రి :**
సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో దిగిన ఫోటోను తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టాడు. ప్రస్తుతం వర్మ చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా

6లో

## హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో వర్షాలు

- అప్రమత్తంగా ఉండాలని సిఎం రేవంత్ ఆదేశం
- ఉమ్మడి మెదక్, భూపాలపల్లిలో జోరు వాన
- బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్

**హైదరాబాద్, నేటిధాత్రి :**
నగరంతో పాటు పలు తెలంగాణ జిల్లాల్లో మళ్లీ వర్షం

6లో

## రామమందిరం పేరుతో

# మోడీ రాజకీయం

- బుల్‌డోజర్లతో కూలుస్తారంటూ మత విద్వేషాలు
- రామాలయానికి పునాది పడ్డదే రాజీవ్ హయాంలో
- కాంగ్రెస్ అప్పుడే అధికారంలోకి వచ్చివుంటే నిర్మాణం జరిగేది
- బీజేపీ లాగా కాంగ్రెస్ రాజకీయాలకు రాముడిని వాడుకోలే
- మోడీ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**హైదరాబాద్, నేటిధాత్రి :**
ప్రధాని మోదీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్నాడని.. కాంగ్రెస్ వస్తే రామాలయాన్ని బుల్డోజర్‌తో కూల్చేస్తారంటూ ప్రచారం చేయడం దారుణమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. మోదీ మత విశ్వాసాలను రెచ్చగొట్టుతున్నాడని.. ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. రామాలయం దేవాలయ గేట్స్ తెరిచింది దివంగత ప్రధాని రాజీవ్ గాంధీయే అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. కోర్టు తీర్పును గౌరవించి హిందువుల

6లో

# ధాన్యం కొనుగోళ్లలో ఉదాసీనత

- కల్లాల్లో తడిసి ముద్దయిన ధాన్యం
- అన్నదాతల ఆందోళనపై కానరాని చర్యలు
- మంత్రి ఉత్తమ్ తీరుపై విమర్శల వెల్లువ

**హైదరాబాద్, నేటిధాత్రి :**
టీఎస్ఎప్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. జేఎన్‌టీయూ హైదరాబాద్‌లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఈ ఫలితాలను విడుదల చేశారు. ఎప్‌సెట్ పరీక్ష లు రాసిన అభ్యర్థులు తమ ఫలితాలకు సంబంధించిన ర్యాంకు కార్డులను టీఎస్ఎప్‌సెట్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ నెల 7 నుంచి 11 వరకు జరిగిన ఈఏపీసెట్ (ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ) పరీక్షలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సుమారు 3.35 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. అగ్రికల్చర్, ఫార్మసీలో 88.25శాతం బాలురు, 90.18శాతం బాలికలు ఉత్తీర్ణత సాధించారు. ఇంజినీరింగ్‌లో 74 38శాతం బాలురు, 75.85శాతం బాలికలు ఉత్తీర్ణత సాధించారు. రెండు విభాగాల్లోనూ బాలురే టాప్‌లో ఉన్నారు. తెలంగాణలో ఇదే మొదటి ఈఏపీసెట్. కాగా, ఈ పరీక్షకు అగ్రికల్చర్



, ఫార్మ విభాగాలకు 91,633 మంది విద్యార్థులు హాజరవగా.. వీరి శాతం 91.24 శాతం ఉంది. ఇంజనీరింగ్ విభాగంలో

6లో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
19-05-2024 ఆదివారం

# స్వాగత ముఖద్వారం కుప్పకూలి ఇద్దరు కూలీలు దుర్మరణం

**అమరావతి, నేటిధాత్రి:**



అనంతపురం జిల్లాకూడేరు మండలం గొద్కూరులో విషాదం చోటు చేసుకుంది . ప్రైవేట్ వెంచర్‌లో స్వాగత ముఖద్వారం కూలి ఇద్దరు కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్ కు చెందిన పూరన్‌సింగ్, హాస, మరో కూలి నిర్మాణపనులు చేస్తుండగా శనివారం ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో వారు కిందపడి తీవ్రంగా గాయపడి మృతి చెందారు. మరో వ్యక్తికి తీవ్రగాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని శవ పంచనామా చేసి మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# పచ్చని పల్లెల్లో గుడుంబా వ్యాపారాల దందా

- గుడుంబా పై ఉక్కు పాదం మోపిన ఎస్సై.
- గుడుంబా స్థావరాలపై దాడులు.
- గుడుంబా అమ్మితే కఠిన చర్యలు తప్పవు ఎస్సై రాజేందర్







**కరకగూడెం,, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. నేటిధాత్రి:**
గుడుంబా స్థావరాలపై ఉక్కు పాదం మోపిన కరకగూడెం ఎస్ఐ రాజేందర్. తమ సిబ్బందితో గుడుంబా తయారు చేసే కేంద్రాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. గుడుంబా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. వివరాల్లోకి వెళితే కరకగూడెం మండలం కన్నాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని కలవాల్నాగారం అటవీ ప్రాంతంలో గుడుంబా తయారీ స్థావరాలపై కరకగూడెం ఎస్సై రాజేందర్ తమ సిబ్బందితో ఆకస్మిక దాడులు నిర్వహించారు. బట్టీలు పెట్టి గుడుంబా తయారు చేస్తుండగా వాటిని పట్టుకొని తమ సిబ్బందితో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేందర్ మాట్లాడుతూ. మండలం లో ఎక్కడ గుడుంబా తయారు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఏజెన్సీ గ్రామాల్లో అమాయక గిరిజనలు గుడుంబా వల్ల తమ జీవితాలను కోల్పోతున్నారని దొంగ చాటుగా గుడుంబా తయారు చేస్తున్నారని సమాచారంతో కలవల అటు ప్రాంతంలో కాటన్ సెర్చ్ నిర్వహించగా గుడుంబా తయారీ స్థావరాలను గుర్తించామని ఆయన తెలిపారు. గుడుంబా తయారీదారులు అక్కడి నుంచి పారిపోయారని గుడుంబా తయారు చేసిన,అమ్మిన వారిపై పీడి యాక్ట్ కేసు నమోదు చేసి జైలుకు పంపియాల్సి వస్తుందని ఆయన తెలిపారు. గ్రామాలలో యువకులు మహిళలు గుడుంబా తయారీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎవరు తయారుచేసిన తమకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ భూములు





- పట్టించుకోని అధికారులు
- ప్రజలు వందల ఫిర్యాదులు చేసిన పట్టించుకోని ఎమ్మార్వో, హుడా అధికారులు
- ఎలాంటిల లేకుండానే అనుమతులు లేకుండానే అనుమతులు జారీ చేసిన జిహెచ్ఎంసి జోనల్ లిసిపి


**శేరిలింగంపల్లి,నేటి ధాత్రి,**
గత వందల సంవత్సరాల నుండి ఆగిన ప్రభుత్వ భూములు 100 101 సర్వే నంబర్లలో మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ కు ఆనుకొని ఉన్న ప్రశాంత్ నగర్ కాలనీలో ఇప్పుడు అక్రమార్కుల చేతిలో వ్యాపారం జరుగుచున్నది ఇవి ప్రభుత్వ భూములు అని ఎవరిని అడిగినా చెబుతారు కానీ అధికారులు మాత్రం సరియైన పరిశీలన చేయకుండానే తప్పుడు పత్రాలతో వచ్చిన వారికి ఎలాంటి లేకుండా అనుమతులు ఇవ్వడం సిటీ ప్లానర్ కి చెల్లింది వారి సమన్వయ లోపంతో ఒకరి పైన ఒకరు చెప్పుకుంటూ ప్రభుత్వ భూమి అక్రమార్కుల చేతిలో బలి అయిపోతున్న గాని పట్టించుకోవడం లేదు ప్రభుత్వ భూములు అక్రమనకు గురవుతున్నాయని ఫోన్ చేసి మరియు వాట్సాప్ ద్వారా తెలియజేసిన గాని ఎలాంటి రెస్పాన్స్ ఉండదు అధికారులు ఇలాగే సమన్వయ లోపంతో ముందుకెల్తే వచ్చే తరాలకు ప్రభుత్వ భూములు మౌలిక సదుపాయాలకు ఉండవు దయచేసి జిల్లా కలెక్టర్ మరియు ఇట్టి విషయం పైన స్పందించి అధికారులను సమయాత్తా పరిచి నిజ నిర్ధారణ చేసి ప్రభుత్వ భూమిని కాపాడి ఇట్టి భూమిని ఆక్రమించిన వారి పైన చర్యలు తీసుకొని ఫిర్యాదులు చేసిన గాని పట్టించుకోని ప్రభుత్వ అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వారి పట్ల కూడా కలెక్టర్ గారు ఆలోచించి వారి పైన కూడ చర్యలు తీసుకోవాలని ప్రజల కోసం ప్రజల పక్షాన కోరడం జరుగుతుంది వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మిద్దెల మల్ల రెడ్డి కోరడం జరిగింది

# తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి

- పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25000 /- సహాయం చెయ్యాలి
- మాజీ సొసైటీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి

**గణపురం నేటిధాత్రి:**
గణపురం మండలం అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25000 ఆర్థిక సహాయం అందించాలని, కల్లాల్లో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే కొనుగోలు చేయాలని గణపురం మాజీ సొసైటీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు రైతులు ఆరుగాలం కష్టం చేసి పండించిన పంట అకాల వర్షాలతో నీట మునిగి రైతు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు మనోధైర్యం ఇవ్వాలని, అలవికానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి రైతులను ఆదుకోవాలని పూర్ణచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు





# ఆఫ్ లైన్ గ్రాండ్ టెస్టుకు దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శైలజ


**భూపాలపల్లి, నేటిధాత్రి:**
గ్రూప్-1(ప్రిలిమ్స్), సివిల్ సర్వీస్ (ప్రిలిమ్స్)- 2024 పరీక్షకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు బి.సి. స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఆఫ్ లైన్ గ్రాండ్ టెస్టును నిర్వహిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శైలజ పేర్కొన్నారు. గ్రూప్-1 (ప్రిలిమ్స్) గ్రాండ్ టెస్టును హనుమకొండలోని బిసి స్టడీ సర్కిల్ లో ఈ నెల 18, 20, 22, 24, 25, 27, 29, 31 జూన్ 1, 3 తేదీలలో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. అలాగే సివిల్ సర్వీస్ (ప్రిలిమ్స్)-2024 ఆఫ్ లైన్ గ్రాండ్ టెస్టును ఈ నెల 23, 26, 28, 30, జూన్ 10, 12 తేదీలలో హైదరాబాద్ లోని సైదాబాద్ స్టడీ సర్కిల్లో నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. ఆఫ్ లైన్ గ్రాండ్ టెస్టుకు జిల్లాకు చెందిన ఆసక్తి గల అభ్యర్థులు సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. ఇతర వివరాలకు 040-27077929, 24071178 నంబర్లు కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవాలని ఆమె సూచించారు.

# స్వామివారి జన్మనక్షత్రం

## ఉత్తరా నక్షత్రం సందర్భంగా పూజలు

- శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో స్వామివారికి నవవిధ అభిషేకములు





**జమ్మికుంట, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో అయ్యప్ప దేవాలయంలో ఉత్తర నక్షత్ర పూజ కార్యక్రమం ఉదయం7:00 గంటలకు లక్ష్మి గణపతి హెూమం నిర్వహించడం జరిగినది అలాగే ప్రతి బుధ శనివారాల్లో నిత్య లక్ష్మీ గణపతి హెూమం నిర్వహించడం జరుగుతుంది అలాగే ప్రతి సంవత్సరానికి దేవాలయములో 108 లక్ష్మీ గణపతి హెూమాలు నిర్వహించడం ఈ దేవాలయం యొక్క ప్రత్యేకత ఈరోజు జరిగిన లక్ష్మీ గణపతి హెూమం ఉత్తరా నక్షత్ర పూజ స్వామివారికి నవవిధ అభిషేకములు విశేష అలంకరణ ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ శ్రీ సిరిమల్ల జయేందర్ గురు స్వామి ఓల్లాల జగదీశ్వర్. పంతాటి రవీందర్. ఏబిసి రమేష్. దాసరి సదానందం. చాకినపల్లి తిరుపతి.యామిని వెంకట్ రెడ్డి .ఎదులాపురం అశోక్ రావుల శ్రీనివాస్. రాంపల్లి జయప్రకాష్ .పసునూటి మురళి . ఏ .శ్రీధర్ బత్తిని సాంబయ్య మయూరి శ్రీనివాస్ బ్రహ్మాజీ సోమశేఖర్ బిస్సాడి రాజు తదితరులు పాల్గొన్నారు

# జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష

- ఉదయం10:30 నుండి మధ్యాహ్నం 01:00 వరకు పరీక్షా సమయం
- బయోమెట్రిక్ విధానంలో అభ్యర్థుల హాజరు నమోదు
- టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి




**భూపాలపల్లి, నేటిధాత్రి:**
జూన్ 09న నిర్వహించే తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని జిల్లాల కలెక్టర్లు సన్నద్ధం కావాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, రీజనల్ కో ఆర్డినేటర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఐడిఓసి నుండి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజిపిఎస్సి చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జూన్ 9న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించు గ్రూప్ -01 ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. ఎటువంటి పొరపాట్లు జరుగకుండా, సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. జూన్ 09న ఉదయం 10-30 నుండి మధ్యాహ్నం 1-00 వరకు నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్షను ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలని, చీఫ్ సూపరింటెండెంట్ మానిటరింగ్ చేసే విధంగా సి.సి. కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం 4473 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రతి రూమ్ లో విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు ఏర్పాటు చేయాలని పరీక్షకు రెండు రోజుల ముందే పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి కేంద్రాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. పరీక్షా కేంద్రాల్లోని గోడలపై ఎలాంటి మ్యాపులు, పట్టికలు, గడియారాలు, ఇతరత్రా లేకుండా చూడాలన్నారు. ప్రతి గదిలో సరైన లైటింగ్, ఫ్యాన్లు సక్రమంగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి గదిలో సీసీ కెమెరా ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

# సమ్మక్క సారక్క ను దర్శించుకున్న వంగపల్లి శ్రీనివాస్ మాదిగ



**భూపాలపల్లి, నేటిధాత్రి:**
ఎమ్మార్పీఎస్ టీ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ కుటుంబ సమేతంగా మేడారం శ్రీ సమ్మక్క సరక్క తల్లులను దర్శించుకున్నారు, వారిని మర్యాపుకగా కలిచిన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేశ్ మాదిగ ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టిఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ, మహేష్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల సతీష్ మాదిగలు, పాల్గొనడం జరిగింది

# శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర

## వారిఆరాధనకు పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జగదీశ్వర్ గౌడ్



**కూకట్పల్లి, నేటిధాత్రి:**
శనివారం రోజు అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో నిర్వహించిన శ్రీ మద్వి రట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర వారి ఆరాధన మహెూత్సవంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటే ష్గౌడ్,నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావుతో కలిసి పూజ కార్యక్రమంలో మన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు అందుకు న్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు రామకృష్ణ గౌడ్,సందీప్ ముదిరాజ్,దండే శ్రీని వాస్,అనిల్ రెడ్డి,రమణచారి,న ర్సింహ చారి,గోపిచారి,కమ్మరి రామ కృష్ణ చారి,రమేష్ చారి,వెంకట్ స్వామి,నవీన్ రెడ్డి,రాము,ఇస్మా యిల్ తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
19-05-2024 ఆదివారం



# 5 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యం పట్టివేత



డెస్క్, నేటిధాత్రి :
5 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని ఆటోలో అక్రమంగా రవాణా చేస్తుండగా సిద్దిపేట టాస్కోఫ్ఫర్స్, రాజగోపాలపేట పోలీసులు పట్టుకున్నారు. నంగునూరు మండలం రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అంక్షాపూర్ గ్రామ శివారులో యాదాద్రి-భువనగిరి జిల్లాకు చెందిన ఓ వ్యక్తి తన ఆటో నెంబర్ %ఋ30ు%-3051లో 5 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యం తరలిస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డి గెలిపించాలి



నర్సంపేట/దుగ్గొండి, నేటిధాత్రి :
త్వరలో జరగబోయే నల్గొండ-ఖమ్మం -వరంగల్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రాకేష్ రెడ్డిని గెలిపించాలని వరంగల్ జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు.నల్గొండ -ఖమ్మం -వరంగల్ గ్రాడ్యుయేట్స్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ దుగ్గొండి మండల కమిటీ అద్వర్యంలో గిర్నిబావిలో గల పార్టీ కార్యాలయంలో దుగ్గొండి మండల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి శానబోయిన రాజ్ కుమార్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.ముఖ్యఅతిధులుగా దుగ్గొండి జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్,ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య,మండల పార్టీ అధ్యక్షుడు సుకినే రాజేశ్వర్ రావు హాజరయ్యారు.కెసిఆర్ నాయకత్వం లో నర్సంపేటను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన నర్సంపేట మాజి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నాయకత్వంలో పార్టీ నీ బలోపేతం చేస్తూ రాకేష్ రెడ్డి గెలుపుకోసం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు.కెసిఆర్ చేసిన అభివృద్ధి చూసి శాసన మండలికి సరైన అభ్యర్థినీ ఎన్నుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల నాయకులు గుండెకారి రంగారావు, అంబీరు రమేష్,బొంతల సాయికుమార్, పొగాకు బాలకృష్ణ, కుమార్, రమేష్, చందపాషా, శ్రీకాంత్, శంకర్, మోహన్ రావు, మోహన్, రాజు తదితరులు పాల్గొన్నారు.










# అతిపిన్న వయస్సు నుండే అయ్యప్ప సేవలో..

**నర్సంపేట, నేటిధాత్రి :**
**తన మేన మామ సహకారంతో అతి పిన్న వయసులోనే అయ్యప్ప దీక్ష తీసుకున్నాడు.దీక్ష తీసుకునే నాటికి 6 యేండ్ల బాల్యం నుండి ధర్మ మార్గాన్ని అయ్యప్ప స్వామి సేవలో ధర్మ ప్రచారంలో భాగస్వామ్యుడై నేటికీ 39 సంవత్సరాల వయస్సు వచ్చినప్పటికీ నిత్యం అయ్యప్ప సేవలో ఉంటూ గురు ఉపదేశం పొంది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక పడిపూజా కార్యక్రమాలు చేస్తూ లీనమైపోయాడు.ఆయన ఒక చిన్న గ్రామంలో జన్మించి ఇటు గ్రామానికి, అటు గుర్తింపు పొందేలా అలరించిన అయ్యప్ప దేవాలయానికి,తన గురువులకు వన్నె తెచ్చాడు బొట్ల నాగరాజు గురుస్వామి.ఆయన అయ్యప్ప స్వామికి చేసిన సేవలు,ధర్మ ప్రచారం పట్ల గుర్తించిన తెలంగాణ రాష్ట్ర అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ నాగరాజు గురుస్వామికి ఒక అరుదైన ఉత్తమ అయ్యప్ప గురు పురస్కార్ అవార్డును వరించింది. ఈ పురస్కార్ అవార్డును కేరళ రాష్ట్రంలోని శబరిమలై అయ్యప్ప దేవాలయంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల రావు ప్రదానం చేశారు.**

- వయస్సు 39 యేండ్లు.... అయ్యప్ప దీక్ష సేవా 33 సంవత్సరాలు...
- 6 యేండ్లకే అయ్యప్ప దీక్ష ప్రారంభం..
- బొట్ల నాగరాజు గురుస్వామి..
- సేవను మెచ్చిన అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ.
- అరుదైన ఉత్తమ అయ్యప్ప గురు పురస్కార్ అవార్డు అందుకున్న నాగరాజు గురుస్వామి.

వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని బాంజిపేట గ్రామానికి చెందిన బొట్ల నాగరాజు గురుస్వామి 6 యేండ్ల అతి పిన్న వయసులోనే తన మేన మామ క్రీ.శే.రమేష్ సహకారంతో వరంగల్ హరి హర క్షేత్రంలో అయ్యప్ప దీక్ష తీసుకున్నాడు.చిన్న తనం నుండే ధర్మ మార్గాన్ని ఎంచుకున్న నాగరాజు వెనకకు తిరిగి చూడకుండా ఒక వైపు అయ్యప్ప స్వామి పూజలు,సేవలు చేస్తూ ధర్మ ప్రచారంలో దూసుకుపోయారు. నర్సంపేట పట్టణంలోని శ్రీధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయంలో సేవలు అందిస్తున్న క్రమంలో కేరళ శబరిమలైలో 2007 లో గురుస్వామిగా ఉపదేశం తీసుకొని 2010 సంవత్సరంలో నర్సంపేట అయ్యప్ప దేవాలయంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ క్రీ.శే.శింగిరికొండ రామాంజనేయులు గుప్తా సహకారం, గరుస్వాములు బ్రహ్మశ్రీ వెంకటేష్ శర్మ, పురుషోత్తమ చార్యలు, పద్మ నాభాన్ నంబూద్రిల గురుబలంతో నారికేళ గురుస్వామిగా యాత్ర చేపట్టారు.ఆనాటి నుండి నేటి వరకు నర్సంపేట డివిజన్ ప్రాంతంతో పాటు హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో అనేక పడిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. చిన్న వయస్సు నుండే అయ్యప్ప దీక్ష తీసుకున్న గురుస్వామి నాగరాజు 30 సంవత్సరాలు కేరళ శబరిమలై అయ్యప్ప స్వామి దేవాలయానికి వన యాత్ర చేశారు.నాగరాజు అయ్యప్ప స్వామి పట్ల చేస్తున్న సేవలు,పూజలు ధర్మ ప్రచారాన్ని గుర్తించిన తెలంగాణ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ 2022-2023 సంవత్సరానికి గాను అరుదైన ఉత్తమ అయ్యప్ప గురు పురస్కార్ అవార్డుకు ఎంపిక చేశారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ అధ్వర్యంలో దేశ వ్యాప్తంగా జరిగే పురస్కారాలు కేరళ రాష్ట్రంలోని శబరిమలై అయ్యప్ప సన్నిధానంలో ఇటీవల జరుగగా తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ జిల్లా నుండి ఈ అరుదైన ఉత్తమ అయ్యప్ప గురు పురస్కార్ అవార్డుకు నర్సంపేట అయ్యప్పస్వామి దేవాలయం గురుస్వామి నాగరాజు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల రావు చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయనకు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ నిర్వాహకులు ఘనంగా సన్మానించి అవార్డును అందించారు.ఈ పురస్కార కార్యక్రమంలో నర్సంపేట దేవాలయం ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా,ఆలయ ఇంఛార్జి రాము గురుస్వామి నాగరాజు వెంట ఉన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ అయ్యప్ప గురు పురస్కారం అందుకున్న గురుస్వామి బొట్ల నాగరాజు మాట్లాడుతూ 1992 లో తన 6 యేండ్ల పిన్న వయసులోనే మొదటి మాల ధారణ అయిందని అన్నారు. అప్పటి నుండి ఈ 2023 సంవత్సరం వరకు మాలధారణ,శబరిమల యాత్ర కొనసాగిస్తూ బ్రహ్మశ్రీ గురుస్వామి వెంకటేష్ శర్మ పర్యవేక్షణలో,ఏబిఏపి రాష్ట్ర ప్రెసిడెంట్ బేతి తిరుమల రావు ఆధ్వర్యంలో నర్సంపేట శ్రీధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంతి పాటు ఇతర పరిసర ప్రాంతంలో చేసిన అయ్యప్ప స్వామివారి సేవలకు,భక్తులకు చేసిన సేవలకు గాను ఉత్తమ గురు పురస్కార్ అవార్డు జ్ఞాపికను శబరిమల సన్నిధానంలో ఆలయ అర్చకులు దేవేష్ మిశ్రా, ఆలయ సిబ్బంది దేశి రాము సమక్షంలో అందుకున్నానని వివరించారు.తన గురుస్వాములు వెంకటేష్ శర్మ, పురుషోత్తమ చార్యలు, పద్మ నాభాన్ నంబూద్రిల గురుబలంతో పురస్కారం వరించిందని ఆనంద భాష్పాలతో నాగరాజు అభివర్ణించారు.అలాగే నాతోటి ఆలయ గురుస్వాములు, సంజీవరావు,యాదగిరి, అనిల్,రాయ సాబ్,అంకూస్ గౌడ్‌లు దీక్షలో, సేవలో నా వెన్నంటే ఉన్నారన్నారు. తన స్థానిక ప్రాంత శిష్య బృందం కిరణ్ గౌడ్,కందుల శ్రీనివాస్ గౌడ్ గురుస్వాములు నాకు ప్రోత్సాహాన్ని ఇచ్చి పడిపూజలో భజనలతో అండగా ఉన్నారని నాగరాజు తెలిపారు.నర్సంపేట అయ్యప్పస్వామి దేవాలయ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ గుప్తా,ట్రస్ట్ కమిటీ సభ్యులు,ఈ ప్రాంత శిష్య బృందం,భక్తుల సహకారంతో తన తనువు ఉన్నంత వరకు అయ్యప్ప స్వామి వారి సేవ చేస్తానని నాగరాజు గురుస్వామి తెలియజేశారు.

# రైస్ మిల్ యజమానిపై చర్యలు తీసుకోవాలి




కమలాపూర్ (హన్మకొండ), నేటిధాత్రి:
కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం నుండి మర్రిపల్లికి వెళ్లే ఆర్ అండ్ బి రహదారిలో నిర్మించిన రైస్ మిల్‌కు భారీ వాహనాలు రావడంతో రహదారి పూర్తిగా ధ్వంసం అయి గుంతల మయంగా మారిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు.నూతనంగా ఏర్పాటైన రైస్ మిల్లుకు భారీ వాహనాల రాకపోకలతో రహదారి పూర్తిగా బురద మయంగా మారడంతో పాదచారులు,వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని, నిత్యం హనుమకొండ, జమ్మికుంటకు వెళ్ళే ఆర్టీసీ బస్సు సర్వీసులు అధికారులు రద్దు చేశారని దీనితో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,రోడ్డు ధ్వంసం ద్వారా మర్రిపల్లి వెంకటేశ్వర్ల పల్లి, వేములపల్లి వరకు సుమారు 10 గ్రామాలకు రాకపోకలు ఇబ్బందిగా మారిందని, అంతే కాకుండా మిల్లు పక్కనే ఉన్న ఎస్సారెస్పీ కెనాల్ స్థలాన్ని ఆక్రమించుకుని యజమాని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అతనిపై చర్యలు తీసుకొని రహదారి పునర్నిర్మాణం చేపట్టాలని కోరుతూ కమలాపూర్ ఎమ్మార్వో, ఎంపీడీవోలకు శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ గట్టు శ్రీధర్, జక్కుల రాజు,కంకటి రామకృష్ణ వినతి పత్రం అందజేశారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు



నర్సంపేట, నేటిధాత్రి :
నర్సంపేట పట్టణం 14వ వార్డుకు చెందిన బొల్లం నర్సయ్య మరణించగా నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ మృతదేహాన్ని సందర్శించారు. పూలమాలలను వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, స్థానిక కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు సాంబయ్య, ముఖ్య నాయకులు లాక్కార్స్ రమేష్, కొయ్యడి సంపత్, గిరగాని రమేష్, బైరీ మురళి, దండెం రతన్ కుమార్, రామగొని శ్రీనివాస్, పొన్నం నర్సి%శీ%హ్మారెడ్డి, దేవండ్ల రాంబాబు, పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దోస్త్ హెల్ప్లైన్ సెంటర్‌ను ప్రారంభించిన ప్రిన్సిపాల్



పరకాల, నేటిధాత్రి :
హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ అడ్మిషన్ల కొరకు కళాశాలలో హెల్ప్ లైన్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.సంతోష్ కుమార్ తెలియజేశారు.పరకాల పరిసర మండలాలైన నడికుడ,రేగొండ మొగుళ్లపల్లి, కమలాపూర్, చిట్యాల,శాయంపేట, ఆత్మకూర్ మండలాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ సంతోష్ కుమార్ తెలియజేశారు.ఏమైనా సందేహాలు ఉంటే దోస్త్ కోఆర్డినేటర్ రవికుమార్ 9963310073, 9573956412 సంప్రదించగలరని తెలియజేశారు.ప్రస్తుతం కాలేజీలో బీఎస్సీ,ఎంపీసీ, ఎంపీసీఎస్,బిజెడ్సి,బిఎస్సి డైరీ,బీకాం కంప్యూటర్స్,బిఏ హెచ్ఈపి గ్రూపులు కలవని కళాశాలలో చేరాలంటే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వాసవిమాత దేవాలయాన్ని సందర్శించిన ఎంపీడీఓ



పరకాల, నేటిధాత్రి :
హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలో శనివారం రోజున వైశ్యుల కుల దైవం శ్రీ వాసవీ మాత జయంతి సందర్భంగా పరకాల యంపిడిఓ పెద్దిఆంజనేయులు వాసవీమాత దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పరకాల మండల ప్రజలు,రైతులు ఆయురారోగ్యాలతో ఉండాలని రానున్న వర్షాకాలంతో రైతులు ఆనందంగా ఉండాలని మాతదేవిని కోరుకున్నామని అన్నారు. అనంతరం ఆలయ అర్చకులు మహదాశీర్వచనం చేసి స్వామి వారి శేష వస్త్రం బహూకరించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు మరియు డాక్టర్ నాగబండి విద్యాసాగర్ తదితర సభ్యులు పాలగొన్నారు.

# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు



నల్లబెల్లి, నేటిధాత్రి :
మండల కేంద్రంలోని ఆర్యవైశ్య మండల సంఘం ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల అధ్యక్షుడు నీలా వెంకటేశ్వర్లు గుప్తా ఇంట్లో వాసవి జయంతి వేడుకలను అంగ రంగ వైభవంగా జరపగా అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు సకల అభిషేకాలు పురోహి తులు శ్రీనివాస శర్మ నిర్వహించి ప్రసాద వితరణ చేశారు అనంతరం నీలా వెంకటేశ్వ ర్లు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టా రు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు గందె శ్రీనివాస్ గుప్తా. మాజీ అధ్యక్షుడు పురం బద్రీనాథ్ కార్యదర్శి గంగిశెట్టి నాగభూషణ్. కోశాధికారి మురికి మనోహర్, మురికి రవీందర్ గుప్తా. రామిని సంతోష్. గంగిశెట్టి శ్రీనివాస్. నీలా శ్రీనివాస్.రామిని నాగరా జు. బచ్చు కిరణ్ కుమార్. శివరాత్రి శ్రీనివాస్. పుల్లూరు శివప్రసాద్. సతీష్ శ్రీరాజ్. మల్యాల రమేష్ ప్రవీణ్ వెంకటేష్ ప్రసాద్ తోపాటు వైస్ ఎంపీపీశ్రీలత మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు..


# నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తా

## ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి తాడిషేట్టి క్రాంతి కుమార్



హసన్‌పర్తి, నేటిధాత్రి :
వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ పట్టభద్రు ల ఎన్నికల సందర్భంగా ఇండిపెండెంట్ అభ్యర్థి తాడిషెట్టి క్రాంతి కుమార్ పలువురిని కలిశారు. కాకతీయ యూనివర్సిటీలో మార్నింగ్ వాకర్స్‌ను కలిసి ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఉన్న తనను గెలిపిస్తే సమస్యలన్నీ పరిష్కారం అయ్యేలా చూస్తానని అదేవి దంగా పబ్లిక్ గార్డెన్ నందు మరియు జిల్లా లైబ్రరీ యందు వెళ్లి లైబ్రరీలో ఉన్న సమస్యలను తెలుసుకొని అభివృద్ధికై తోడ్పడుతూ అన్ని విధాలుగా కృషి చేస్తానని తెలిపారు. పట్టభద్రులందరూ ఇండిపెండెంట్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న తనను అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో తాడిషేట్టి క్రాంతి కుమార్‌తో పాటూ పలువురు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం



నడికూడ, నేటిధాత్రి:
వైశాఖమాసం దశమి శనివారం రోజున శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి - గోవిందాంబల ఆరాధన మరియు వివాహ మహోత్సవం నడికూడ మండల కేంద్రంలో విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పురోహితులు కడివెండి ప్రశాంత్ చారి,బండ్లోజు రమేష్ చారి లచే వైభవంగా శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి - గోవిందాంబల కళ్యాణ మహోత్స వైభవోపేతంగా కనులవిందుగా జరిపించారు. స్వామి వారు అభిజిత్ లగ్నమున అమ్మవారి మెడలో మంగళసూత్రం కట్టడం జరిగింది.ఉదయం నుండి గణపతి పూజ,పూజ మండప ఆరాధన,రుద్ర హోమము,లక్ష్మి గణపతి హోమము,నవగ్రహ హోమం,పూర్ణాహుతి మహా నివేదన,అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం స్వామివారి రథాన్ని సాయంత్రం గ్రామంలోని వీధులలో ఊరేగింపు నిర్వహించి,భక్తులు మంగళ హారతులు అందుకుని తిరిగి స్వామి వారు ఆలయానికి చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కడివెండి నరేందర్ చారి,గౌరవ అధ్యక్షులు బెజ్జంకి వెంకటయ్య చారి,గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలకంటి రాజు చారి,ఉపాధ్యక్షుడు బెజ్జంకి రాజేందర్ చారి,ప్రధాన కార్యదర్శి బండ్ల రాజు చారి, సంఘం నాయకులు కడివెండి రంగయ్య చారి,సుదర్శన్ చారి,బిక్షపతి చారి, కృష్ణమూర్తి చారి, క్రిష్ణాది సాంబయ్య చారి, ఎలకంటి ప్రభాకర్ చారి,కనుకుల రవీందర్ చారి, సత్యం చారి,రాజు చారి, బండ్ల రమణా చారి,మహిళా భక్తులు, కుల సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో ఆర్డినరీ బస్సులకు ఎక్స్ప్రెస్ చార్జీలు వసూల్

డెస్క్, నేటిధాత్రి :
ఖమ్మం జిల్లా మధిర ఆర్టీసి డిపో నందు గత కొన్ని రోజులుగా ఆర్డినరీ బస్సులను ఎక్స్ప్రెస్ బస్సులుగా నడుపుతున్నారని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ఈ ఆర్డినరీ బస్సులకి ఎక్స్ప్రెస్ రంగులు వేసి ప్రజల దగ్గర నుండి అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కావున తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ఈ విషయంపై తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# తెలంగాణ మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బరిగెల బాబు నియమకం



వరంగల్ జిల్లా, నేటిధాత్రి :
తెలంగాణ మాదిగజేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నన్ను నియమించినటువంటి తెలంగాణ మాదిగ జేఏసీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పిడమర్తి రవన్నాకి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి వీరేందర్ అన్నకి నా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను భవిష్యత్తులో మాదిగ జేఏసీ అభ్యున్నతి కొరకు మాదిగ జేఏసీ నిర్ణయాలను తూచా తప్పకుండా పాటిస్తానని ఏ నిర్ణయం తీసుకున్నా మాదిగ జేఏసీ బలోపేతానికి మాదిగలకు ఆత్మగౌరవ పత్రిక అయినటువంటి మాదిగ జేఏసీ నా కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ నా రాష్ట్రంలో మన నాయకుడు పిడమర్తి రవన్న అదేవిధంగా వీరేంద్ర అన్న ఈ పిలుపునిచ్చిన వరంగల్ జిల్లాను అదేవిధంగా రాష్ట్రంలో అగ్రభాగాన ఉంచుతానని అందరికీ పేరుపేరునా తెలియజేసుకుంటూ ధన్యవాదాలు తెలియజేస్తున్నా.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ఇంత అక్కసా

**హైదరాబాద్, నేటిధాత్రి :**
మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చేయడాన్ని ప్రధాని నరేంద్ర మోదీ జీర్ణించుకోలేకపోతున్నారని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇవ్వడంతో మెట్రో ప్రయాణించే మహిళలు తగ్గిపోతున్నారని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. మోదీ వ్యాఖ్యలపై పొన్నం ప్రభాకర్ రీకౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేవని, ఇంకా కొత్త బస్సులు తీసుకొచ్చి పథకాన్ని ముందుకు తీసుకెళ్లామన్నారు.
కొన్ని రాష్ట్రాల్లో అక్కడ ఉన్న పరిస్థితుల ఆధారంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని వివరించారు. ఆర్టీసీలో ప్రయాణానికి, మెట్రో ప్రయాణానికి సంబంధం లేదని, ఇప్పటికే మెట్రో బోగీలను పెంచమని విజ్ఞప్తి చేశామన్నారు. ప్రధాని మోదీ రాజకీయ లబ్ధికి సంబంధించిన ఆలోచన చేయడం సరికాదని పొన్నం ప్రభాకర్ చురకలంటించారు. మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం ఇచ్చినంత మాత్రాన ఏదో నష్టం జరుగుతున్నట్లు మాట్లాడడం ప్రధాని హోదాకు తగదని పలికారు. చిన్న చిన్న అంశాలపై మోదీ మాట్లాడి ప్రధాని లాంటి పదవి స్థాయిని తగ్గించుకోవద్దని పొన్నం ఎద్దేవా చేశారు.

# ఫైర్ క్రాకర్ రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, నేటిధాత్రి :**
సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో దిగిన ఫోటోను తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం వర్మ చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రతి సంవత్సరం దర్శకరత్న దాసరి నారాయణరావు జన్మదినం సందర్భంగా మే 4న డైరెక్టర్స్ డే జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ సంవత్సరం కూడా ఘనంగా జరిపేందుకు డైరెక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తోంది. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ సంవత్సరం మే 4 కాకుండా మే 19న జరుపాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం డైరెక్టర్స్ అసోసియేషన్ లో ఉన్న కొంతమంది డైరెక్టర్స్ కలిసి ప్రముఖుల వద్దకు స్వయంగా వెళ్లి ఆహ్వానం అందిస్తున్నారు. ఇందులో భాగంగానే తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించేందుకు పలువురు దర్శకులు వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి శాలువా కప్పి ఆహ్వానం అందించారు. ఇక్కడ విశేషం ఏంటంటే.. రేవంత్ రెడ్డిని కలవడానికి వెళ్లిన వారిలో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కూడా ఉన్నారు. సాధారణంగా ఆర్జీవీ ఇలాంటి కార్యక్రమాలకు పెద్దగా ఇంట్రెస్ట్ చూపించడు. అలాంటిది ఆయనే స్వయంగా వెళ్లి ఆహ్వానం అందించడం చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితో దిగిన ఫోటోను తన సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. నా ప్రియ మిత్రుడు, ఫైర్ క్రాకర్ గౌరవనీయులైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసాను.. అంటూ రాసుకొచ్చారు. ప్రస్తుతం వర్మ చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# రైతుల పట్ల సానుకూల నిర్ణయాలు తీసుకోవాలి

**హైదరాబాద్ , నేటిధాత్రి :**
సీఎం రేవంత్ రెడ్డి రైతుల పట్ల సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నట్లు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు.
రైతుబంధు పథకం గురించి చర్చించాలి. ప్రధానితో సహా చాలా మంది రైతుబంధు పథకాన్ని స్వాగతించారు. పీఎం కిసాన్ పథకానికి స్ఫూర్తి రైతుబంధు అని పేర్కొన్నారు. పంట కోతల తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుబంధు ఇచ్చింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు రైతు భరోసా అమలు కాలేదు. రైతుభరోసా అమలు చేసి ఎకరాకు రూ. 15 వేలు ఇవ్వాలి. రైతుల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నానని వినోద్ కుమార్ పేర్కొన్నారు.
వరి పండించిన రైతులకు రూ. 500 బోనస్ ఇవ్వాలి. బోనస్‌ను బోగస్‌గా మార్చకండి. నిన్న బీఆర్ఎస్ చేసిన నిరసనలకు మంచి స్పందన వచ్చింది. బోనస్, మద్దతు ధర విషయంలో రేవంత్ రెడ్డి మాట తప్పారు. మీరు ముందే చెబితే డిపాజిట్ కూడా రాకపోవు. అకాల వర్షాలతో ధాన్యం తడిసింది. వరి ధాన్యానికి కనీస మద్దతు ధర ఇవ్వాలి. రైతుల క్వింటాల్ ధాన్యం రూ. 1800కే అమ్ముకుంటున్నారు. కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి అని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.

# ఆప్ ఎంపీ స్వాతిమాలివాల్ కేసు

## కేజ్రీవాల్ పిఎస్ బిభవ్ కుమార్ అరెస్ట్

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీ స్వాతి మాలివాల్‌పై దాడి కేసులో ఢిల్లీ పోలీసులు చర్యలు తీసుకున్నారు. తనపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ దాడి చేశారని స్వాతి మాలివాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ కేసులో ఢిల్లీ పోలీసులు బిభవ్ కుమార్‌ను శనివారం అరెస్ట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టై బెయిల్ మీద బయటకు వచ్చిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను కలిసేందుకు స్వాతి మాలివాల్ ఇంటికెళ్లారు. ఆ సమయంలో కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ తనపై దాడి చేశాడని ఆరోపణలు చేశారు. కుర్చీలో కూర్చొన్న తనపై బిభవ్ కుమార్ విచక్షణరహితంగా దాడి చేశారని, కాలితో తన్నారని ఆరోపించారు. ఆ తర్వాత బిభవ్ కుమార్‌పై పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టారు. ఆ కేసు ఆధారంగా బిభవ్ కుమార్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. స్వాతి మాలివాల్ ఘటన ఆప్, బీజేపీ మధ్య మాటల యుద్దానికి దారితీసింది. స్వాతి చేత బీజేపీ మాట్లాడిస్తోందని ఆప్ ఆరోపించింది. ఆప్ నేతల ఆరోపణలను బీజేపీ నేతలు ఖండించారు. ఆ రోజు ఏం జరిగిందో తెలియజేసేందుకు ఓ వీడియో విడుదల చేసింది. కేజ్రీవాల్ ఇంటి బయట రికార్డయిన ఓ వీడియోను రిలీజ్ చేసింది. ఆ వీడియోలో కేజ్రీవాల్ నివాసం నుంచి బయటకు వస్తోన్న స్వాతి మాలివాల్ స్పష్టంగా కనిపించారు. బయటకు వచ్చే సమయంలో మహిళ సెక్యూరిటీ సిబ్బంది ఆమె చేయి పట్టుకొని కనిపించారు. మెయిన్ రోడ్డు మీదకు వచ్చిన తర్వాత ఇద్దరి మధ్య వాగ్వివాదం జరిగింది. తర్వాత కూడా ఓ పోలీస్ అధికారి రాగా.. అతనితో స్వాతి మాలివాల్ మాట్లాడారు.

# తెలంగాణకు కావలసింది అధికార స్వరాలు కాదు.. ధిక్కార స్వరాలు




**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణకు కావలసింది అధికార స్వరాలు కాదు.. ధిక్కార స్వరాలు.. ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఖమ్మం – వరంగల్ – నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ కేటీఆర్ ట్వీట్ చేశారు.
బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి హన్మకొండ జిల్లాలోని ఒక మారుమూల గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. ప్రతిష్టాత్మక బిట్స్ పిలానిలో విద్యాభ్యాసం చేశారు. మేనేజ్‌మెంట్, ఎకనామిక్స్‌లో డ్యూయల్ మాస్టర్స్ డిగ్రీ పొందారు. అమెరికాలో ఏడేళ్ల పాటు పలు అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగం చేసిన రాకేష్ రెడ్డి.. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారని కేటీఆర్ తెలిపారు.

## ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వం కలిగిన రాకేష్ రెడ్డి..

అద్భుతమైన వాగ్ధాటి, పోరాట పటిమ, ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వం కలిగిన రాకేష్ రెడ్డి.. సమకాలీన రాజకీయాంశాలపై, ఆర్థిక స్థితిగతులపై ప్రముఖ వార్తా పత్రికల్లో ఆర్టికల్స్ రాయడమే కాకుండా నవశకానికి నాంది, ప్రగతి రథ చక్రాలు, ఫిస్కల్ ఫెడరలిజం, ద డాన్ ఆఫ్ న్యూ ఎరా, తెలంగాణ ఎకానమీ లాంటి పుస్తకాలను రచించారు.
సివిల్స్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు ఇండియన్ ఎకానమీ, తెలంగాణ ఎకానమీపై గెస్ట్ లెక్చర్లు కూడా ఇచ్చారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే పేద విద్యార్థుల కోసం రాకేష్ రెడ్డి ఈ–క్లాసెస్ యాప్ అనే ఫ్రీ కోచింగ్ యాప్‌ను రూపొందించి ఉచితంగా అందజేశారు. హన్మకొండలో మెగా జాబ్ మేళాలు నిర్వహించారు. టీవీ చర్చల్లో చురుగ్గా పాల్గొని, విద్యార్థి, నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యల, హక్కులపై బలంగా గళం విప్పారు అని కేటీఆర్ గుర్తు చేశారు.

## నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాడు..



కరోనా మహమ్మారి సమయంలో, వరంగల్‌లో వరదలు వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలిచి తన వంతు సహాయాన్ని అందించారు. ఇండస్ ఫౌండేషన్ ద్వారా ఓరుగల్లులో కూచిపూడి, పేరిణి లాంటి నృత్య కళలను, పల్లె సంస్కృతులను, సాహిత్యాన్ని, మన జానపద కళారూపాలను పరిరక్షించడం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారు. కేసీఆర్ ఆశీస్సులతో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న రాకేష్ రెడ్డి.. ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి సరైన చాయిస్. యువకుడు, ఉన్నత విద్యావంతుడు, ప్రశ్నించే తత్వం, లోతైన విషయ పరిజ్ఞానం ఉన్న రాకేష్ రెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే.. పట్టభద్రుల గొంతుకగా నిలుస్తారు. నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాడు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో మీ మొదటి ప్రాధాన్యత ఓటు రాకేష్ రెడ్డికే వేసి.. వారిని గెలిపించాలని కోరుతున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో ఉదాసీనత

2,40,618 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తంగా మొత్తం ఈఏపీసెట్ కి 3,32,251 మంది విద్యార్థులు హాజరయ్యారు. టీఎస్ఎప్‌సెట్ ఫలితాల్లో ఇంజనీరింగ్ విభాగంలో తొలి 9 ర్యాంకులను అబ్బాయిలు కైవసం చేసుకున్నారు. ఇందులో మొదటి రెండు ర్యాంకులు ఏపీ విద్యార్థులు సాధించారు. టాప్ 10 ర్యాంక్‌లో ఒక్క అమ్మాయి మాత్రమే నిలిచింది. ఇంజనీరింగ్ విభాగంలో ఫస్ట్ ర్యాంక్ సతివాడ జ్యోతిరాదిత్య – శ్రీకాకుళం, రెండవ ర్యాంక్ గొల్ల లేఖ హర్ష – కర్నూల్, మూడవ ర్యాంక్ రిషి శేఖర్ శుక్ల సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో టాప్ టెన్‌లో ఒక్క అమ్మాయి మాత్రమే నిలిచింది. ధనుకొండ శ్రీనిధి – విజయనగరం, 10వ ర్యాంక్ సాధించింది. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్ లింబాద్రి ఫలితాలను విడుదల చేశారు. ఫలితాల వెల్లడి సందర్భంగా విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ.. గతేడాది వరకు ఎంసెట్ పేరు మీద పరీక్షలు నిర్వహించామని, ఈసారి ఎంసెట్ పేరును మార్చి ఎప్‌సెట్‌ను మొదటి సారిగా నిర్వహించామని తెలిపారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు 1,00,432 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. 91,633 మంది 91.24 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇక ఇంజనీరింగ్ విభాగానికి 2,54750 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 2,40,618 మంది 94.45 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని ఆయన తెలిపారు.
ఈ సందర్భంగా ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి మాట్లాడుతూ.. ఈఏపీసెట్ రాసిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. గత పదేళ్లలో ఎన్నడూ లేనంతగా ఈసారి పరీక్షలకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామని, పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. గతంలో ఒక్కో షిఫ్ట్ లో 25 వేల మంది మాత్రమే పరీక్ష రాసేవారు. ఈసారి ఒక్కో షిఫ్ట్‌లో 50వేల మంది పరీక్ష రాసినట్లు ఆయన వెల్లడించారు. ఫలితాలు చూసి విద్యార్థులు ఆందోళన చెందవద్దని సూచించారు. త్వరలోనే కౌన్సెలింగ్ షెడ్యూలును విడుదల చేస్తానమని లింబాద్రి తెలిపారు. ఇంజినీరింగ్, అగ్రి రెండు స్ట్రీమ్‌లలోనూ ఏపీ విద్యార్థులదే మొదటి ర్యాంకు సాధించారు. ఇక ఎంసెట్ ఫలితాల్లో మొదటి రెండు ర్యాంకులు ఏపీ విద్యార్థులకే రావడం విశేషం.

# మెదక్ అభ్యర్థి వెకట్రామిరెడ్డిని అరెస్ట్ చేయాలి

**హైదరాబాద్, నేటిధాత్రి :**
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వెంకట్ రామిరెడ్డిని అరెస్ట్ చేయాలని బీజేపీ నేత రఘునందన్ రావు అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో వెంకట్ రామిరెడ్డి పాత్ర ఉందని మాజీ డీసీపీ రాధాకిషన్ రావు స్టేట్ మెంట్ ఇచ్చాడు. వెంటనే వెంకట్ రామిరెడ్డిని అరెస్టు చేయాలని డీజీపీని కలిసి రఘునందన్ రావు ఫిర్యాదు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో వెంకట్ రామిరెడ్డికి సంబంధించిన మూడు కోట్లు తరలించినట్లు రాధాకిషన్ రావు స్టేట్ మెంట్ ఇచ్చారన్నారు. అయితే ఇప్పటివరకు వెంకట్ రామిరెడ్డిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. వెంకట్ రామిరెడ్డిని ఎందుక అరెస్ట్ చేయడం లేదో.. ఆయనను ఎవరు కాపాడుతున్నారో చెప్పాలన్నారు. మంత్రి పొంగులేని వియ్యంకుడు కావడంవల్లే వెంకట్ రామిరెడ్డిని అరెస్ట్ చేయడం లేదా... ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని రఘునందన్ రావు అన్నారు. వెంకట్ రామిరెడ్డికి వ్యతిరేకంగా సాక్ష్యాలున్నా.. ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. మాజీ డీసీపీ రాధాకిషన్ రావు స్టేట్ మెంట్ ఆధారంగా వెంకట్ రామిరెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని రఘునందన్ రావు డీజీపీని కోరారు.

# రామమందిరం పేరుతో మోడీ రాజకీయం

**హైదరాబాద్, నేటిధాత్రి :**
ప్రధాని మోదీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్నాడని.. కాంగ్రెస్ వస్తే రామాలయాన్ని బుల్డోజర్‌తో కూల్చేస్తారంటూ ప్రచారం చేయడం దారుణమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. మోదీ మత విశ్వాసాలను రెచ్చగొట్టుతున్నాడని.. ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. రామాలయం దేవాలయ గేట్స్ తెరిచింది దివంగత ప్రధాని రాజీవ్ గాంధీయే అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. కోర్టు తీర్పును గౌరవించి హిందువుల మనోభావాలు గౌరవించే విధంగా రామ్ లల్లా గేట్స్ తెరిచింది రాజీవ్ గాంధీయేనని జీవన్ రెడ్డి వెల్లడించారు. దేవాలయ గేట్స్ తెరిచినప్పుడు మోదీ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. 1989లో శిలన్యాస్ చేశారు.. అప్పుడు ప్రధాని రాజీవ్ గాంధీ. గుడి శంకుస్థాపనకి అనుమతి ఇచ్చింది రాజీవ్ గాంధీ. 1989లో రాజీవ్ గాంధీ అధికారం లోకి వస్తే అప్పుడే రామాలయం పూర్తి అయ్యేదని అన్నారు. ఫైజాబాద్ కోర్ట్ తీర్పు ను గౌరవించి 1989 లో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు. అయోధ్య రామ్ లాల్లో గేట్లు తెరిచాడన్నారు. రామ మందిరం అంకురార్పణ రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు జరిగిందన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. రామ మందిర్ నిర్మాణ జాప్యానికి బీజేపీనే కారణమని కీలక వ్యాఖ్యలు చేశారు. లేదంటే 20 ఏండ్ల ముందు నిర్మాణం పూర్తి అయ్యేదన్నారు. అప్పుడు మోడీ ఎక్కడ ఉన్నాడన్నారు. వాస్తవాలను కప్పి పుచ్చడానికి మోడీ ప్రయత్నం చేస్తున్నాడని తెలిపారు. మత సామరస్యానికి కట్టుబడి ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. విద్వేషాలను రెచ్చగొట్టే పార్టీ బీజేపీ అన్నారు. శ్రీ రాముణ్ణి రాజీవ్ గాంధీ ఆదర్శంగా తీసుకున్నాడని తెలిపారు. న్యాయ స్థానం తీర్పును ఎవరైనా గౌరవించాలన్నారు. బీజేపీ న్యాయ స్థానం



ఆసరాగా తీసుకుని నిర్మాణం చేసిందన్నారు. బీజేపీ ఎన్నికల కోసం గుడిని వాడుకోవడం వల్లనే వివాదం జరిగిందన్నారు.. దేశంలో మత విశ్వాసాలు రెచ్చగొట్టడంతో ఈ అంశం తీవ్రం అయ్యింది. దేశంలో ధార్మిక చింతనను పెంపొందించింది రాజీవ్ గాంధీ. ఆయన ప్రధానిగా ఉన్నపుడు దూరదర్శన్‌లో రామాయణ, మహా భారతాలు ప్రసారమయ్యాయి. ఆదర్శ దేవుడిగా.. పాలనలో ప్రజాభిప్రాయాన్ని విలువని ఇచ్చింది శ్రీరాముడు. దూరదర్శన్‌లో ఎవరి ఆలోచన విధానానికి అనుగుణంగా టెలికాస్ట్ అయ్యాయి? హిందువుల మనోభావాలు గౌరవించేది గాంధీ కుటుంబం. సెక్యులరిజం అంటే అందరి భావలను గౌరవించడమే' అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. రామ మందిర్ నిర్మాణ జాప్యానికి బీజేపీనే కారణమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. మోడీ ప్రధాని హోదాలో ఉండి మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారన్నారు. స్వార్థ రాజకీయాల కోసం మీరు దేశాన్ని ఎటు వైపు తీసుకపోవాలని అనుకుంటున్నారని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. ఆర్టీసీ బస్ లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని మోడీ తప్పు పడుతున్నారన్నారు. మహిళల పట్ల మోడీకి ఉన్న వివక్షత అర్థమౌతుందన్నారు. మోడీ ముస్లిం రిజర్వేషన్ల విషయంలో ద్వంద వైఖరిని అవలంబిస్తున్నాడని అన్నారు. దేశంలో బుల్ డోజర్ కల్చర్ ను తెచ్చింది బీజేపీ పార్టీ, కాంగ్రెస్ కాదన్నారు.

# ఓటర్లను రెచ్చగొడుతున్న మోడీ

**ముంబై, నేటిధాత్రి :**
లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓటర్లను రెచ్చగొడుతున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. విపక్ష 'ఇండియా'కి ఓటు వేసి గెలిపిస్తే రామాలయంపై బుల్డోజర్ నడిపిస్తుందంటూ పదేపదే ప్రధాని చేస్తున్న వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్సీపీ–ఎస్పీ నేత శరద్ పవార్, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరేతో కలిసి ముంబైలో శనివారంనాడు నిర్వహించిన మీడియా సమావేశంలో ఖర్గే పాల్గొన్నారు. ఇప్పటి వరకూ మాదగ్గర బుల్డోజర్లు లేవు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్న వారిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి. ప్రధానమంత్రే స్వయంగా ఈ వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజలను రెచ్చగొడుతున్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజ్యాంగ ప్రకారం అన్నింటినీ పరిరక్షిస్తాం. మేము రాజ్యాంగాన్ని అనుసరిస్తాం అని ఖర్గే స్పష్టం చేశారు. మహారాష్ట్రలో నిజమైన పార్టీకి బదులు బీజేపీకి మద్దతిస్తున్న వర్గాలకు ఎన్నికల కమిషన్ గుర్తులను కేటాయించడాన్ని ఆయన తప్పుపట్టారు. నయవంచన, కుట్రలతో మహారాష్ట్రలో చట్టవిరుద్ధంగా 'మహాయుతి' ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రధానమంత్రే స్వయంగా దీనికి మద్దతిచ్చారని, మహారాష్ట్రలో ర్యాలీలు కూడా తీశారని అన్నారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో చీలికలు తెచ్చే ప్రయత్నం చేస్తుంటారని ఆరోపించారు. నిజమైన పార్టీల నుంచి గుర్తులు లాక్కుని బీజేపీకి మద్దతిచ్చే పార్టీలకు వాటిని కేటాయించడం వంటి నిర్ణయాలన్నీ మోదీ ఆదేశాల మీదే జరుగుతున్నాయన్నారు. మహారాష్ట్రలో 'ఇండియా' కూటమి పనితీరుపై ఖర్గే ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 48 సీట్లలో 46 సీట్లు తమ కూటమి గెలుచుకుంటుందని, ప్రజలే స్వయంగా ఈ విషయం చెబుతున్నారని అన్నారు. తమ కూటమి బీజేపీని ఓడించి గరిష్టంగా సీట్లు గెలుచుకోవడం ఖాయమని చెప్పారు. ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ మధ్య ఎన్నికల డైనమిక్స్‌పై అడిగిన ఒక ప్రశ్నకు ఖర్గే సమాధాన మిస్తూ, ఢిల్లీలో రెండు పార్టీలు బీజేపీకి వ్యతిరేకంగా కలిసి పనిచేస్తున్నాయని, పంజాబ్‌లో వేర్వేరుగా పోటీలో ఉన్నాయని చెప్పారు. ఇది ప్రజాస్వామ్యం. బీజేపీని ఓడించడానికి ఏమి చేయాలో అది చేస్తాం అని ఖర్గే తెలిపారు. లోక్‌సభ ఐదో విడత ఎన్నికల్లో భాగంగా మహారాష్ట్రలోని 6 నియోజకవర్గాల్లో మే 20న పోలింగ్ జరుగనుంది. ధులే, దిండోరి, నాసిక్, కల్యాణ్, పాల్ఘర్, భివాండీ, థానే నియోజకవర్గాలు ఇందులో ఉన్నాయి.

# బలమైన ప్రభుత్వంతోనే శత్రుదేశాలకు వణుకు

**అంబాలా/ముంబై, నేటిధాత్రి :**
కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉండాల్సిన అవసరాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీనొక్కిచెప్పారు. కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉంటే శత్రువు మనపై ఏది చేయాలన్నా ఒకటికి వంద సార్లు ఆలోచిస్తాడని అన్నారు. ఎన్నికల ఘట్టం చివరిదశకు చేరుకుంటున్న వేళ ప్రధాని మోడీ ప్రచారంలో దూసుకుపోతున్నారు. హర్యానాలోని అంబాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ శనివారంనాడు ప్రసంగించారు. ఆరో విడత ఎన్నికల్లో భాగంగా హర్యానాలోని 10 లోక్‌సభ స్థానాలకు మే 25న పోలింగ్ జరుగనుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశంలో బలమైన ప్రభుత్వం ఉంటే, శత్రువులు మనపై ఏది చేయడానికైనా ముందు వందసార్లు ఆలోచిస్తారు. పాకిస్థాన్ 70 ఏళ్ల నుంచి భారతదేశానికి ఇక్కట్లపాలు చేస్తోంది. వాళ్లకు చేతిలో బాంబులు ఉన్నాయి. ఇవాళ వాళ్ల చేతుల్లో భిక్షాపాత్ర ఉంది. బలమైన ప్రభుత్వం అనేది ఉంటే శత్రువులు వణుకుతారని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌ను ప్రస్తావిస్తూ, అక్కడి పరిస్థితిని బలహీన ప్రభుత్వం ఉంటే మార్చగలదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయాన్ని ఓసారి గుర్తుచేసుకుంటే హర్యానాలోని వీరమాతలు రేయింబవళు ఆందోళనతో ఉండేవారనీ, ఈరోజు పదేళ్లుగా అవన్నీ ఆగిపోయాయని చెప్పారు. బలమైన మోదీ ప్రభుత్వం 370వ అధికరణ అనే గోడను కూల్చేసిందని, కశ్మీర్ అభివృద్ధి దిశగా పయనిస్తోందని తెలిపారు. జూన్ 4వ తేదీన ఫలితాలు వెలువడడానికి మరో 17 రోజులే ఉన్నాయని, నాలుగు విడతల పోలింగ్‌లో ఇండియా కూటమి ఎత్తులను ప్రజలు చిత్తుచేశారని అన్నారు. దేశభక్తి నరనరాల్లో ఉన్న రాష్ట్రం హర్యానా అని, దేశవ్యతిరేక శక్తులు ఏవో ఇక్కడి ప్రజలకు బాగా తెలుసునని అన్నారు. ప్రజల కలలు పండించడమే తన రిజల్యూషన్ అని, అదే తన గ్యారెంటీ అని మోదీ హామీ ఇచ్చారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా రేయింబవళ్లు పనిచేస్తానని, వికసిత్ భారత్‌కు పేదలు, యువకులు, మహిళలు, రైతులు నాలుగు మూల స్తంభాలని చెప్పారు. నా దేశం, నా హిందుస్థాన్ బలపడాలనే ఆలోచనతో ఈ నాలుగు స్తంభాలను పటిష్టం చేస్తానని అన్నారు. ఇకపోతే తరవాత మహారాష్ట్రలో పర్యటించారు. కాంగ్రెస్ చెబుతున్న మేనిఫెస్టోలోని హామీలు అమలు చేస్తే భారత్ దివాళా తీయడం ఖాయమని ప్రధాని మోదీ విమర్శించారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం ముంబయిలో పర్యటించారు. ప్రతిపక్ష ఇండియా కూటమి ముంబయికి నమ్మకద్రోహం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోని మావోయిస్టుతో పోల్చిన ఆయన.. దాన్ని అమలు చేస్తే దేశ ఆర్థిక వ్యవస్థ పతనావస్థకు చేరుతుందని చివరకు భారత్ దివాళా తీస్తుందని విమర్శించారు. మనుగడే కష్టంగా మారిన కాంగ్రెస్ ఇష్టానుసారంగా హామీలు ఇస్తోంది. దేవాలయాల్లో బంగారం, మహిళల మెడలో మంగళసూత్రాలపై ఆ పార్టీ కన్ను పడింది. 50 శాతం వారసత్వ పన్ను విధానాన్ని అమలు చేయాలని భావిస్తోంది. ప్రజల ఆస్తిని ఎక్స్ రే తీసి, ఓట్ జిహాద్ గురించి మాట్లాడే వారి ఓటు బ్యాంకుకు అప్పగిస్తోంది. పది సంవత్సరాల పాలనాకాలానికి సంబంధించిన రిపోర్ట్ కార్డు, 25 సంవత్సరాల దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం నా వద్ద ఉన్న ప్రణాళికలు ఒక వైపు, పదుల సంఖ్యలో ప్రధాని అభ్యర్థులు ఉన్న ఇండియా కూటమి మరో వైపు నిలబడ్డాం. ప్రజలు ఎటు వైపు ఉండాలో ఇప్పటికే తేల్చేశారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం, జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దైనా అతి కష్టంతో కూడుకున్న పనులు. వాటిని మా హయాంలో పూర్తి చేయగలిగాం. ఇవన్నీ మీ విలువైన ఓటుని సరైన నాయకత్వానికి అప్పగించడం వల్లే అయ్యాయి. మరోసారి బీజేపీ సర్కార్‌ని ఆశీర్వదించండని ప్రధాని మోదీ ఓటర్లను కోరారు.

# హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో వర్షాలు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
నగరంతో పాటు పలు తెలంగాణ జిల్లాల్లో మళ్లీ వర్షం మొదలైంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో జోరువాన కురిసింది. భూపాలపల్లి జిల్లాలో కూడా మరోమారు వర్షం దంచికొట్టింది. శనివారం మధ్యాహ్నం నగరంలోని పలు ప్రాంతాల్లో చిరుజల్లులతో ప్రారంభమైన వర్షం క్రమంగా ఎక్కువైంది. గచ్చిబౌలి, మాదాపూర్, చందానగర్ , మియాపూర్, కూకట్ పల్లి, శేరిలింగంపల్లి, పటాన్ చెరు, అమీన్పూర్ బిహెచ్ఎల్ తదితర ప్రాంతాల్లో వాన పడుతోంది. బషీర్ బాగ్, హిమాయత్ నగర్, అబిడ్స్, నాంపల్లి ప్రాంతాల్లోనూ వర్షం కురిసింది. రెండు రోజుల క్రితం హైదరాబాద్ లో కుండపోత వర్షం కురిసిన సంగతి తెలిసిందే. భారీ వర్షానికి మహానగరంలో జనజీవనం స్థంభించిపోయింది. పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. రోడ్లపై నీరు చేరుకుని చెరువులను తలపించింది. దీంతో వాహనాదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనాలు ముందుకు కదలలేక భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఇక, రాష్ట్రంలోని పలు జిల్లాలోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. దీంతో పంటనష్టం జరిగడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వాపోతున్నారు. మరోవైపు రానున్న 5 రోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావణ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తోన్న సంగతి తెలిసిందే. మే 23వ తేదీ వరకు కూడా తెలంగాణ, ఏపీలో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 22న నైరుతీ బంగాళాఖాతంపై అల్పపీడనం ఏర్పడే సూచనలు ఉన్నాయి. అల్పపీడనం బలపడి మే 24 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా శ్రీలంక వరకు ఉపరితల ద్రోణి ఆవరించింది. సముద్రమట్టానికి 3.1 కి.మీ. ఎత్తున ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. తమిళనాడులోని ఉత్తర ప్రాంతాల వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించింది. ఈ నెల 23వ తేదీ వరకు ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ అండమాన్ సముద్రంలో నైరుతీ రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. బంగాళాఖాతంలో ఆగ్నేయ ప్రాంతాలపై నైరుతీ రుతుపవనాలు విస్తరించ నున్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది.

# ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి ఇంటిదగ్గర చెత్త



**వనపర్తి నేటిదాత్రి :**
రాష్ట్ర ప్లోర్డు వైస్ చైర్మన్ 33 వ వార్డు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గర రోడ్డుమీద చెత్త పేరుకుపో నది ఎక్కడెక్కడినుండో చెత్త తెచ్చి రోడ్డుపై వేస్తున్నారు బాటాచారులు ద్విచక్ర వాహనదారులు ప్రజలు చెత్తను చూసి అసహ్యించుకుంటున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకొని రాష్ట్ర ప్లా నింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి ఇంటిదగ్గర రోడ్డుపై ఉన్న చెత్తను తీయించాలని వార్డు ప్రజలు కలెక్టర్ ను ఒక ప్రకటనలో కోరారు.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**భద్రాచలం నేటిధాత్రి :**
దుమ్ముగూడెం మండలం లక్ష్మి నగరం గ్రామంలో గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో అజ్మీర్ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం ఇచ్చిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు నాయకులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో రక్తదాన శిబిరం

**డెస్క్, నేటిధాత్రి :**
స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ 18వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో రక్తదాన శిబిరం నిర్వహించారు. మేనేజర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.
బ్లడ్ బ్యాంకులో రక్త నిల్వలు తగ్గిన నేపథ్యంలో రక్తదానం చేసిన దాతలను బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి అభినందించి ప్రశంస పత్రాలు అందజేశారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండలంలో పలు గ్రామాలకు చెందిన వారు మృతి చెందడంతో మండలంలోని భరత్ నగర్ ఇందిరమ్మ గ్రామానికి చెందిన రుద్రారపు చంద్రయ్య గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన బచ్చుపల్లి నరసయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చి ప్రభుత్వపరంగా గాని పార్టీ పరంగా గాని అండగా ఉంటామని మృతుల కుటుంబ సభ్యులు అధర్య పడవద్దని వారి కుటుంబ సభ్యులకు బరసోనిచ్చారు అలాగే వారి వంతు సహాయంగా చంద్రయ్యకు



10000 రూపాయలు నరసయ్యకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఇట్టి కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మండల అధ్యక్షులు రాజన్న పాక్స్ చైర్మన్ భాస్కర్ గౌడ్ ఎంపిటిసి చెన్నమనేని వెంకట్రావు మాజీ ఎంపీపీ సరస్వతి జిల్లా సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు జిల్లెల్ల మాజీ సర్పంచ్ మాట్ల మధు ఇందిరానగర్ మాజీ సర్పంచ్ పిట్ల నాగరాజు అనిల్ రెడ్డి నాయకులు అంజయ్య గౌడ్ తోట శంకర్ రాజు అప్రోచ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం పట్ల శ్రద్ధ రాబోవు అవసరాలకు నిలుస్తున్న మాజీ మంత్రి

**వనపర్తి, నేటిధాత్రి:**
వ్యవసాయం పట్ల శ్రద్ధ రైతులకు రాబోవు తరాలకు మాజీ వ్యవసాయ శాఖ మంత్రి ఆదర్శంగా నిలుస్తున్నారని మీడియా సెల్ ఇంచార్జ్ నందిమల్ల అశోక్ తెలిపారు. చేవెళ్ల దగ్గర బస్తి పూర్ గ్రామంలో డాక్టర్ శరతుకు చెందిన వ్యవసాయం మేకలు గొర్రెల పెంపకం కేంద్రాన్ని నిరంజన్ రెడ్డి సందర్శించారని అక్కడ చేపడుతున్న విధివిధానాలను తెలుసుకొని డాక్టర్ శరత్ కు వ్యవసాయం గురించి పలు సూచనలు సలహాలు ఇచ్చారని అశోక్ తెలిపారు విద్యావంతులు డాక్టర్లు రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని అగ్రగామిగా నిలిపినందుకు డాక్టర్ శరత్ ను మాజీ మంత్రి అభినందించారని అశోక్ తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో రైతులు వలసలు వెళ్లకుండా చెరువులు ప్రాజెక్టుల ద్వారా ప్రతి ఎకరాకు నీళ్ల అందించారని అశోక్ పేర్కొన్నారు



# రెండు రోజుల్లో వడ్లు కొనుగోలు చేయాలి

- లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహిస్తాం
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్

**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం షానగర్ గ్రామంలో జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన బిజెపి నాయకులు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని, వానకాలం మొదలైన ఇంకా వడ్ల కొనుగోలు పూర్తి కాలేదని, వర్షానికి వడ్లు తడిసిపోతున్న రైతుల బాధ తెలియడం లేదా అని ప్రశ్నించారు. వెంటనే రెండు రోజుల్లో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల



ప్రధాన కార్యదర్శులు పోచంపెల్లి నరేష్, పురేళ్ల శ్రీకాంత్ గౌడ్, యువ మోర్చా మండల అధ్యక్షులు దుర్శెట్టి రమేష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బొమ్మ కంటి భాస్కర్, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రామ్, మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శులు దయ్యాల రాజు, ఎడవెల్లి లక్ష్మణ్, మండల యువ మోర్చా ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్, మండల ఐటి సెల్ కన్వీనర్ మాడిశెట్టి జయంత్, సీనియర్ నాయకులు కట్ట రవీందర్, ఐటి సెల్ కోకన్వీనర్ మూల వంశీ, బూత్ కమిటీ అధ్యక్షులు కడారి శ్రీనివాస్, రేండ్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల జూనియర్ కళాశాల గుండాల ప్రథమ సంవత్సరములో ప్రవేశమునకు ఆహ్వానం

**గుండాల (భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :**
2024-26 విద్యా సంవత్సరానికి గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల గుండాల నందు మొదటి సంవత్సరంలో (జూనియర్ ఇంటర్) నందు ఎంపీసీ, బైపీసీ, సీఈసి గ్రూపులలో అడ్మిషన్ల భర్తీ కొరకు ఈ దిగువ తెలిపిన కళాశాలలో కౌన్సిలింగ్ నిర్వహించబడును కౌన్సెలింగ్ సెంటర్ బాలురు. టీటీడబ్ల్యు యూఆర్ జేసీ (బాయ్స్). కిన్నెరసాని నందు 25-05-2024న కౌన్సిలింగ్ నిర్వహించబడును ఆసక్తి గల విద్యార్థులు మరియు ఇటీవలే పదవ తరగతి(2023-24) పూర్తయిన రెగ్యులర్ విద్యార్థునులు తప్పకుండ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పైన చూపిన తేదీలలో మరియు తమకు కేటాయించిన కౌన్సిలింగ్ సెంటర్ల నందు హాజరు కాగలరు. మరియు గ్రామీణ ప్రాంత వాసుల వారికి రూ1,50,000/- పట్టణ ప్రాంత వాసులకు రూ2,00,000/-ఆదాయం కలిగినవారు అర్హులు. ఈ సదావకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని గుండాల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ జి.హరికృష్ణ ప్రకటన ద్వారా తెలిపారు.

# యువకుడిని కొట్టిన థైబజార్ నిర్వాహకుడు

- చర్చి ఆవరణలో దుకాణాలు తీసివేయించిన సదరు యువకులు.
- ఆవేదన వ్యక్తం చేస్తున్న కూరగాయల వ్యాపారులు...



**రామాయంపేట (మెదక్), నేటిధాత్రి :**
చర్చి ఆవరణలో ఉంటున్న యువకున్ని రామయంపేట పట్టణానికి చెందిన థైబజార్ నిర్వహికుడు కొట్టడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. వెంటనే చర్చి ఆవరణలో ఉన్న దుకాణాలు, కూరగాయల దుకాణాలను తీసివేయాలని చర్చి ఆవరణలో ఉంటున్న నివాసులు ఆ షాపులను తొలగించడం జరిగింది. తమ ఆవరణలో ఉంటున్న దుకాణాల నుండి తైబజర్ వసూలు చేయడంతో పాటు తమకు సంబంధించిన వ్యక్తిని కొట్టడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్చి ఆవరణలో ఏ ఒక్క కూరగాయ దుకాణం కూడా ఉండవద్దని వెంటనే కాలి చేసి వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన కూరగాయ దుకాణ నిర్వాహకులు వారిని ప్రాధేయపడి బతిమిలాడడం జరిగింది. తాము ఏలాంటి తప్పు చేయలేదని ఆ గొడవకు తమకు ఎలాంటి సంబంధం లేదని వేడుకున్నారు. విషయాన్ని రామంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

**భూపాలపల్లి నియోజకవర్గం జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు**

**మొగుళ్ళపల్లి, నేటిదాత్రి :**
మొదటి ప్రాదాన్యత ఓటు వేసి గెలుపుకు సహకరించాలని భూపాలపల్లి జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు పిలుపునిచ్చారు. ప్రశ్నించేగొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి గత ప్రభుత్వం లో జరిగిన అరాచకలనఎ ప్పటికపుడు ప్రజల ముందు ఉంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఖమ్మం నల్గొండ వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకారమైన విషయం అని దీనిలో భాగంగానే ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గవ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులను గుర్తించి ప్రతిఒక్క కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పనిచేసి తిన్మార్ మల్లన్నకు మొదటి ప్రాదాన్యా ఓటు వేసే విధంగా సహకారం అందిచలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు తక్కల్లపల్లి రాజు పిలుపునిచ్చారు.




# తీన్మార్ మల్లన్న గెలుపు కోసం నియోజకవర్గ విభాగాలు కష్టపడాలి

**టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్**

**భద్రాచలం, నేటిదాత్రి :**
పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోరుతూ టి.పి.సి.సి సభ్యులు బుడగం శ్రీనివాస్, భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ ఈ ప్రకటన ద్వారా నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ద్వారా వారు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఒక జాబ్ నోటిఫికేషన్ గానీ, ఉద్యోగ పోటీ పరీక్షలను గాని సక్రమంగా నిర్వహించలేక కోర్టుతో ముట్టుకాయలు ఏపించుకున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థి, నిరుద్యోగుల పట్ల అనుచిత వైఖరి అనునిత్యం %ూ% న్యూస్ వేదికగా ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న ప్రభుత్వాన్ని ఎండగడుతూ అలుపెరగని పోరాటం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చి,నిరుద్యోగులు, విద్యార్థుల కోసం జాబ్ నోటిఫికేషన్ విడుదల చేసి, పోటీ పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. ఈనెల 27న జరగబోయే వరంగల్,నల్గొండ,ఖమ్మం ఉమ్మడి పట్టభద్రుల ఎన్నికల్లో ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న చింతపండు నవీన్‌కి భద్రాచలం నియోజకవర్గ విద్యావంతులందరూ బ్యాలెట్ బాక్సులో రెండో నెంబర్‌లో ఉన్నటువంటి హస్తం గుర్తుపై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ విద్యావంతులను కోరారు. భద్రాచలం నియోజకవర్గంలోని ఎన్.ఎస్.యు.ఐ,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, సేవాదళ్, ఎస్సీ సెల్,ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల వారు పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపులో భాగస్వాములు అవ్వాలని ఆయన కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.



# "అభ్యాస" పాఠశాలకు గుర్తింపు ఇవ్వకూడదు



**మంచిర్యాల జిల్లా డిఈఓకి ఫిర్యాదు**

**మంచిర్యాల, నేటిదాత్రి :**
మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో విద్యాశాఖ మరియు ఫైర్, మున్సిపల్, పోలీస్ మరియు పై ఇతర శాఖల అనుమతులు లేకుండా యాజమాన్యాలు వారి ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తూ రేకుల షెడ్డులో పాఠశాలను నిర్వహిస్తూ ఎలాంటి " ఓపెనింగ్ " అనుమతి పత్రం లేకుండానే ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, సిబ్బంది ద్వారా అమాయక తల్లిదండ్రులను మోసపూరిత హామీలు చెప్పి అడ్మిషన్లు చేస్తూ తప్పుత్రోవ పట్టించి విద్యార్థుల జీవితాలతో చేలగాటమాడుతున్నారు. కావున ఇట్టి పాఠశాలపై పూర్తిగా విచారించి విద్యా శాఖను, విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేయడంపై చట్ట పరమైన చర్యలు చేస్తూ పాఠశాలను గుర్తింపు ఇవ్వకూడదని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ కె సల్మాన్ పాషా నస్పురి అఖిల్ కళ్యాణ్ రాజు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**చందుర్తి, నేటిధాత్రి:**
రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని బంటు ఆనందం గత కొద్ది నెలల నుండి అనారోగ్యంతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు విషయం తెలుసుకున్న మల్యాల గ్రామ యువకుడు పొంచెట్టి వెంకటేష్ సన్నాఫ్ తిరుపతి శనివారం రోజున కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం 5000 రూపాయలు అందించారు ఈ సందర్భంగా



మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆనందం గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందాడని తెలిపారు. ఇట్టి కార్యక్రమంల ఈసరి శ్రీనివాస్ సంటి ప్రసాద్ రొండి సాగర్ బంటు అంజయ్య,రొండి రాజు పాల్గొన్నారు.

# మహిళా శక్తి కొట్టు కేంద్రాల ప్రారంభం

**లక్షెట్టిపేట (మంచిర్యాల), నేటిథాత్రి :**
మండలములో ఈ రోజు మహిళా శక్తి కుట్టు కేంద్రాలు వెంకట్రావుపేట, చందారం, జెండవెంకటాపూర్ గ్రామాలలో యం.పి.డి.వో.శ్రీమతి కే.సరోజ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో సరోజ మాట్లాడుతూ మండలములో మొత్తం 1108 మంది విద్యార్థులు,29 పాఠశాలలు ఉన్నాయి. వీరికి వివిధ గ్రామాలలో చదువుతున్న విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించే బాధ్యత స్వయం సహాయక సంఘాలకు ఇవ్వడం జరిగింది. మహిళా సంఘాలకు ఆర్థికంగా ఎదగడం కోసం ఈ పని అప్ప చెప్పడం జరిగినది. పాఠశాలలు ప్రారంభం అయ్యే నాటికి ఈ యొక్క దుస్తులు అందించాలనే లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.యం.శ్రీమతి లక్ష్మి మరియు సంబధిత పంచాయితీ కార్యదర్శులు, %జజ,జూాం,ాఁ+% మెంబెర్స్ పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

**బీఎన్‌వివై ట్రస్ట్ చైర్మన్ బిఎన్ వీరూ యాదవ్**



**కూకట్పల్లి, నేటిధాత్రి :**
శనివారం రోజు హైదర్ నగర్‌లోని శ్రీరామ్ నగర్‌లో నివసించే నిరుపేద కుటుంబా నికి చెందినటువంటి రామయ్య అనే వ్యక్తి ప్రమాదవశాతం తన అర్థ బాడి చర్మం కాలిపోవడం జరిగినది.బి ఎన్ వి వై ట్రస్ట్ ద్వారా వారికి ఆర్థిక సహాయం చేయడం జరిగినది. ఇక్కడ బి ఎన్ వి వై ట్రస్ట్ చైర్మన్ బిఎన్ వీరూ యాదవ్ 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగినది. అంతేకాకుండా వారి యొక్క కుటుం బ స్థితిగతులను తెలుసు కోవడం జరిగి నది.అలాగే అతను త్వరగా కోలుకోవాలని కోరుకుంటు న్నానని తెలిపారు.

# వడ్ల కొనుగోలు సందర్శన



**చందుర్తి, నేటిధాత్రి:**
బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంతో పాటు వివిధ గ్రామాలలో వరి ధాన్యం సందర్శించిన బిజెపి నాయకులు మాట్లాడుతూ రోహిణి కార్తె సమీపిస్తున్న ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. ప్రభుత్వం వెంటనే వడ్లు కొనుగోలు చేస్తూ లారీలను తొందరగా పంపించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య మాజీ సెస్ డైరెక్టర్ అల్లాడి రమేష్ మండల పోంచేటి రాకేష్ మండల కార్యదర్శి చింతకుంట గంగాధర్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు, పేరుక, గంగరాజు మండల ఓబిసి మోర్చా అధ్యక్షులు చింతకుంట సాగర్, బూత్ అధ్యక్షులు సిర్రం తిరుపతి పెరుక రంజిత్ మరియు రైతులు పాల్గొన్నారు.

# వ్యవసాయశాఖలో అధికారుల కొరత

**మంచిర్యాల జిల్లా, నేటిధాత్రి :**
రిమంచిర్యాల జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారుల కొరత ఏర్పడి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోని బెల్లంపల్లి, మంచిర్యాలలో ఉన్న రెండు వ్యవసాయ డివిజన్లకు ఏడీఏగా, డివిజన్ సహాయ వ్యవసాయాధికారిగా, మరోవైపు జిల్లా వ్యవసాయశాఖ అధికారిగా ఒక్కరే ఉన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ ముంచుకొస్తూ జూన్ 1 నుంచి వానాకాలం సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో పర్యవేక్షించాల్సిన అధికారులు లేకుండా పోయారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవ, కళ్యాణం



**చందుర్తి, నేటిధాత్రి:**
రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని తిరుమల తిరుపతి ప్రతిరూపంగా కొలువై ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 17వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగ రంగ వైభవంగా నిర్వహిస్తామని ఆలయ అర్చకులు కందాలై వెంకటరమణా చార్యులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 21న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షికోత్సవం పురస్కరించుకొని స్వామివారి కళ్యాణం నిర్వహించబడుతుందని చుట్టుపక్క గ్రామ ప్రజలు భక్తులు హాజరై శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి కళ్యాణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# రెండు యూనివర్సిటీలకు మాదిగ ప్రొఫెసర్లను వీసీలుగా నియమించాలి

- ఉస్మానియా యూనివర్సిటీ లేదా జేఎన్టీయూ వీసీ పదవిని మాదిగలకు కేటాయించాలి
- ఉన్నత విద్యామండలి చైర్మన్ గా మాదిగలను నియమించాలి
- కొమ్ము శేఖర్ మాదిగ ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి




**హైదరాబాద్, నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్రంలోని 10 యూనివర్సిటీలకు వైస్ చాన్సలర్లను నియమించడం కోసం ప్రభుత్వం సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేసిన సందర్భంగా... తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్లను రెండు యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లుగా నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఎంఎస్ఎఫ్ గా కోరుతున్నాం..ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజి ప్రాంగణంలో ఎంఎస్ఎఫ్ ముఖ్యుల సమావేశం ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ మాట్లాడాతూ 107 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీకి గత సమైక్యాంధ్ర పాలకుల నుండి మొదలుకొని స్వరాష్ట్రమైన ప్రత్యేక తెలంగాణలో కేసీఆర్ పరిపాలనలో కూడా మాదిగలపై వివక్ష చూపి వీసీలుగా నియమించకుండా పాలన పరమైన పదవుల నియామకాల్లో అణచివేచే ధోరణితో వ్యవహరించారన్నారు. 51 సంవత్సరాల చరిత్ర కలిగిన జేఎన్టీయూ హైదరాబాదులో కూడా ఇప్పటివరకు ఒక్క దళితుడిని/మాదిగలను నియమించకపోవడం చూస్తే అడ్మినిస్ట్రేటివ్ పదవుల నియామకాల్లో కూడా అంటరానితనం,వివక్ష చూపినట్లుగా చాలా స్పష్టంగా అర్థం అవుతుంది అని ఆయన అన్నారు. పరిపాలన అనుభవం, సీనియారిటీ, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు అన్ని అర్హతలు కలిగి ఉన్న మాదిగ ప్రొఫెసర్లను తెలంగాణలోని ప్రధాన యూనివర్సిటీల్కైన ఉస్మానియా యూనివర్సిటీ లేదా జేఎన్టీయూ హైదరాబాదుకు వైస్ ఛాన్సలర్ గా నియమించాలని తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ని డిమాండ్ చేశారు. నాటి ఉమ్మడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలుకొని నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు ఉన్నత విద్యా మండలిలో మాదిగలకు కనీసం ప్రాతినిధ్యం కల్పించకపోవడం బాధాకరమని.. ప్రభుత్వం వెంటనే తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ గా మాదిగలను నియమించాలని ఆయన కోరారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం జరిగిన ఉద్యమంలో ప్రజలను చైతన్యవంతం చేయడం కోసం ఆట ఆడే దగ్గర, పాట పాడే దగ్గర, జైళ్లకు వెళ్లే దగ్గర, ప్రాణ త్యాగాలు చేసే దగ్గర, ఉద్యమాన్ని సజీవంగా నడిపించడం కోసం వ్యూహకర్తలుగా, ప్రధాన ఉపన్యాసకులుగా ఉన్న వాళ్లలో మాదిగ కులానికి చెందిన ప్రొఫెసర్లు,విద్యార్థులు ప్రజలే ముందు వరుసలో ఉన్న విషయాన్ని గమనించాలి. మాది ప్రజా పాలన అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత పాలకుల వలె వివక్ష చూపకుండా, అణచివేసే ధోరణితో కాకుండా మాదిగలకు పాలనాపరమైన అడ్మినిస్ట్రేటివ్ నియామకాల్లో సముచితస్థానం కల్పించి సామాజిక న్యాయం చేయాలన్నారు ప్రకృతి నాకు సహకరిస్తుంది అని చెప్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు ఎంపీ,ఎమ్మెల్యే సీట్ల కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా మీరు చేసిన అన్యాయాన్ని ప్రతి మాదిగ బిడ్డ గమనించారని.. కాబట్టి త్వరలో నియమించబోయే ఉపకులపతుల నియామకాల్లో మాదిగలకు ప్రధాన భాగస్వామ్యం కల్పించాలని..లేకపోతే ఆ ప్రకృతి కూడా మీకు సహకరించదనీ ..మాదిగలపై వివక్ష చూపి అణచివేసిన వారు రాజకీయంగా మూల్యం చెల్లించుకున్నారన్నారు. మీ రాజకీయ ఎదుగుదలలో అండగా ఉన్న మాదిగలకు ముఖ్యమంత్రిగా మీరు మాదిగలకు ఉప కులాలకు న్యాయం చేసి రుణం తీర్చుకోవాలన్నారు ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో.... ఎంఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ, గుండాల రవితేజ మాదిగ,బొల్లికొండ వేణు మాదిగ, కోల హరీష్ మాదిగ,సంతోష,రవి,ప్రదీప్,రమేష్ మాదిగ,నవీన్ మాదిగ,రామకృష్ణ మాదిగ,సైదులు తదితరులు పాల్గొన్నారు

# వీడిన పిరమిడ్ల మిస్టరీ!



**కైరో, నేటిధాత్రి:**
ఈజిప్టు పిరమిడ్ల నిర్మాణం వెనుక ఉన్న మిస్టరీ వీడింది. భూమిలో పూడుకుపోయిన 64కి.మీ. పొడవైన నైలునది పాయ 'అర్హామత్'ను ఉపగ్రహ చిత్రాల ఆధారంగా పరిశోధకులు గుర్తించారు. వేల ఏండ్ల నుంచి ఎడారి కింద మరుగున పడిన ఈ పాయ 31 పిరమిడ్ల పక్క నుంచి ప్రవహిస్తున్నదని, పిరమిడ్ల నిర్మాణానికి ఉపయోగించిన భారీ బండరాళ్లను ఈ పాయ ద్వారానే రవాణా చేశారని యూనివర్సిటీ ఆఫ్ నార్త్ కరోలినా విల్మింగ్టన్ అధ్యయనం తేల్చింది.

## గ్రామపంచాయతీలో ఉచిత మెడికల్ క్యాంప్

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీలో 19వ తారీకు రోజున ఉదయం ఏడు గంటల 30 నిమిషాల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు లేబర్ కార్డు ఉన్నవారికి ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నారని సంబంధిత అధికారులు తెలిపారు ఇట్టి క్యాంపులో 100కు పైగా రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారని షుగరు గాని థైరాయిడ్ విటమిన్ డి ఊపిరితిత్తులు కిడ్నీ లివర్ ఉండే బ్లడ్ గ్రూపింగ్ క్యాన్సర్ ఎలర్జీ సంబంధిత సమస్యలకు వైద్య పరీక్షలు చేయబడునని పరీక్ష కేంద్రానికి లేబర్ కార్డు కలిగిన ఉన్నవారికి ఉచిత మెడికల్ క్యాంపు కలదని ఇట్టి క్యాంపుకు తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి మరియు సిఎస్సి హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహిస్తున్నామని సంబంధిత అధికారులు తెలియజేశారు ఇట్టి అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని లేబర్ కార్డు పోగొట్టుకున్న వారు ఎవరైనా ఎక్కడైనా లేబర్ కార్డుపెట్టి మర్చిపోయిన వారెవరైనా మెడికల్ క్యాంపులు సద్వినియోగం చేసుకోగలరనీ సంబంధిత అధికారులు తెలియజేశారు

## బిఆర్ఎస్ నియోజకవర్గస్థాయి సన్నాహక సమావేశం




మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి,ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ పట్టభద్రులు,బిఆర్ఎస్ నాయకులు ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,సొసైటీ,మార్కెట్ చైర్మన్లు,కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు,ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

**పరకాల నేటిధాత్రి:**
వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా పరకాల నియోజకవర్గంలోని దామెర మండలంలోని ఏ.ఎన్.ఆర్. గార్డెన్స్ లో బిఆర్ఎస్ పార్టీ పరకాల నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్,జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,వరంగల్ ఎంపీ అభ్యర్థి డా.సుధీర్ కుమార్,పరకాల



## కాంగ్రెస్ పార్టీ మండల ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలను పరామర్శించిన నాయకులు



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:**
తంగళ్ళపల్లి మండలం ఇందిరానగర్ గ్రామం భరత్ నగర్ చెందిన రుద్రారపు చంద్రయ్య కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన బచ్చపల్లి నరసయ్య కుటుంబ సభ్యులను కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదవస్తు మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి వారి కుటుంబాలనుఆదుకునే విధంగా మండల కాంగ్రెస్ పార్టీ తరఫున వారికి తెలియజేస్తామని తమ వంతు సహాయంగా పిడుగుపాటుతో మృతి చెందిన కుటుంబానికి 5000 రూపాయలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి 3000 రూపాయల చొప్పున అందజేశారు ఈ సందర్భంగా ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు 50 కేజీల బియ్యం ఒక్కొక్కరికి అందజేసిన కాంగ్రెస్ పార్టీ నేత సత్తు శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని మృతుల కుటుంబాలకు అండగా అండగా ఉండడానికి సంబంధిత అధికారులతో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడినట్టు నాయకులు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తు శ్రీనివాస్ రెడ్డి చుక్క శేఖర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మండల అధ్యక్షులు



**గొల్లపల్లి నేటిధాత్రి:**
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం భీమ్ రాజ్ పల్లి గ్రామంలో (బీబీకే) భీమ్ రాజు పల్లి బొమ్మన కుమార్ క్రికెట్ టోర్నమెంట్ స్వర్గీయ కంది లక్ష్మినర్సమ్మ – నారాయణ, బొమ్మెన వెంకమ్మ–బుచ్చయ్యల జ్ఞాపకార్థంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు బొమ్మెన కుమార్, గ్రామ మాజీ సర్పంచ్ రేవెల్ల సత్యనారాయణ గౌడ్, రేవెల్ల లింగయ్య, రేవెల్ల స్వామి, చిర్ర గంగాధర్, సరసాని తిరుపతిరెడ్డి, కందుకూరి శ్రీనివాస్, తాడూరి నారాయణ, చెన్నాడి కృష్ణారావు, తాడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గట్టుప్పల గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షునిగా పెద్దగాని కుమార్

**నల్లగొండ జిల్లా, నేటిధాత్రి:**
గట్టుప్పల గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షునిగా పెద్దగాని కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం గట్టుప్పల మండల కేంద్రంలో ఎక్సైజ్ శాఖ అధికారి దశరథ ఆధ్వర్యంలో గీత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికనిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పెద్దగాని కుమార్ మాట్లాడుతూ, సంఘం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని వారు ఈ సందర్భంగా తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీధన్యవాదాలు తెలియజేశారు.సంఘం అభివృద్ధి కోసంఇలాంటి వివక్ష లేకుండాపనిచేస్తానని తెలిపారు. అనంతరంసంఘం ఉపాధ్యక్షులుగాపెద్దగాని ముత్యాలు, కార్యదర్శిగాభీమ గాని వెంకటేశం,కోశాధికారిగామాధగోని రాముస్వామి,సంయుక్త కార్యదర్శిగాపెద్ద గాని యాదయ్య,సభ్యులుగానీల శంకరయ్య,పెద్దగాని గణేష్,బండారు మల్లేష్,పెద్ద గాని రాములు,కర్నాటి అబ్బాయ,దేవేందర్ లనుఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద గాని రాఘవేంద్ర, పెద్దగాని ముత్యాలు, మాధగోని సత్తయ్య, భీమ గాని మల్లేష్,, వెంకటేష్, బండారు సత్తయ్య, పెద్ద గాని నరసింహ, మునుకుంట్ల సత్తయ్య, భీమ గూని యాదయ్య, పెద్దగాని సత్తయ్య, ముత్యాలుతదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయానికి కృషి చేయాలి

➢మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి.

**నల్లబెల్లి, నేటిధాత్రి:**
ఉమ్మడి వరంగల్ నల్లగొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా గొంతుకై వస్తున్న తీన్మార్ మల్లన్నను పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క పట్టభద్రులు, నిరుద్యోగ యువత తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అదేవిధంగా తీన్మార్ మల్లన్న గెలుపుకై పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని



ఆయన కోరారు కార్యక్రమంలో నర్సంపేట ఇన్చార్జి గాడి పెల్లి యాకన్న, చెడుపాక గణేష్, జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, నాయకులు బత్తిని మహేష్, వంగ రమేష్, బేతి భరత్, పురుషోత్తం సురేష్, గాజు బిక్షపతి, మాసంపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్పల్లి దుబాయ్ గేట్ కార్యకర్త ను పరామర్శించిన బండి రమేష్.


**కూకట్పల్లి, నేటిధాత్రి:**
ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న పార్టీ కార్యకర్తను కూక ట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శనివారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. బోయిన్పల్లి దుబాయ్ గేట్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త అబ్దుల్ సత్తార్కు ఇటీ వల గుండెపోటు వచ్చింది. చికిత్స తీసుకొ ని శనివారం ఇంటికి చేరుకున్నా రు. ఈ విషయం తెలుసుకున్న బండి రమేష్ కార్యకర్త ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఆయ నతో పాటు వెళ్లిన కార్యకర్తల మధ్యన బాధితునికి చెప్పడం ఆయనకు కొండంత ఊపిరి పోసినట్లు అయిందని సత్తార్ భాయ్



తెలియజేశారు. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ వెంట పార్టీ నాయకులు,కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

# తాజ్‌ను మరిపించేలా


ఆగ్రా అనగానే అందరికీ తాజ్‌మహల్ గుర్తొస్తుంది. కానీ, చాలామందికి తెలియని మరో అద్భుత నిర్మాణం తాజ్‌మహాల్‌కు 12 కి.మీ. దూరంలోనే ఉంది. ఇదే స్వామి బాగ్. రాధాస్వామి ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని ప్రారంభించిన శివ్ దయాల్ సింగ్ స్మృతిగా దీన్ని నిర్మించారు. నిర్మాణానికి దాదాపు 106 ఏండ్లు పట్టింది. 1904లో నిర్మాణ పనులు ప్రారంభమై కొన్ని రోజులకే ఆగిపోయాయి. 1922లో మళ్లీ ప్రారంభమై ఇప్పుడు నిర్మాణం పూర్తయ్యింది. రాజస్థాన్‌లోని మక్రానా నుంచి తెప్పించిన పాలరాయితో దీన్ని నిర్మించారు.



# సినిధాత్రి

# మహానటి త్యాగం?

నటీనటులకు పాత్రల డిమాండ్ మేరకు కొన్ని త్యాగాలు తప్పనిసరి. కొందరు ఆ త్యాగాలు చేయలేకే సినిమాలను కూడా వదిలేసిన దఖలాలున్నాయి. ముఖ్యంగా పెదవి ముద్దుల విషయంలో కొందరు హీరోయిన్లు కచ్చితంగా ఉంటారు. అందుకే అలాంటి ఇంటిమేట్ సన్నివేశాలు కథలో ఉంటే, దర్శకులు కూడా అందుకు అంగీకరించే హీరోయిన్లనే ఎంచుకుంటారు. ఖలీస్ దర్శకత్వంలో రూపొందుతోన్న 'బేబీ జాన్' సినిమాలో ఇలాంటి రొమాంటిక్ సీనే ఒకటుందట. ఆ సన్నివేశం కథకు చాలా ఇంపార్టెంట్ కావడంతో ఆ సన్నివేశంలో నటించేందుకు అభ్యంతరం తెలుపని కథానాయిక కోసం ఆయన వెతికారట. ఆ వెతుకులాటలో కీర్తిసురేశ్



అతనికి దొరికిందని బాలీవుడ్ సమాచారం. కథ, పాత్ర.. రెండూ నచ్చడంతో ఈ మహానటి పెదవి ముద్దుకు ఓకే చెప్పేసిందన్న వార్త బీటౌట్‌లో బలంగా వినిపిస్తున్నంది. వరుణ్‌ధావన్ పంట పండిందని బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. కెరీర్ ప్రారంభం నుంచీ స్కిన్‌షోకు దూరంగా ఉన్నది కీర్తిసురేశ్. 'మహానటి' ప్రభావంతో వరుస పరాజయాలు కూడా ఎదుర్కొన్నది. దాంతో మహేశ్ 'సర్కారు వారి పాట' నుంచి కీర్తి రూట్ మార్చింది. కథానాయికగా ఎదగాలంటే పట్టువిడుపులు తప్పనిసరి అని గ్రహించి, తెలివిగా ముందుకెళ్తున్నది. ఇందులో భాగంగానే తన తొలి బాలీవుడ్ మూవీలో ఈ సాహసానికి సిద్ధపడిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మరి ఇందులో నిజం ఎంతో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

# కేన్స్‌లో మెరిసిన రామ్ చరణ్ హీరోయిన్



ఫ్రాన్స్‌లో 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అట్టహాసంగా జరుగుతోంది. ఈ వేడుకల్లో బాలీవుడ్‌కు చెందిన పలువురు స్టార్స్ సందడి చేస్తున్నారు. ప్రత్యేకంగా డిజైన్ చేసిన డ్రెస్‌లను ధరించి రెడ్ కార్పెట్‌పై హొయలు పోతున్నారు. ఇక టాలీవుడ్ స్టార్ రామ్ చరణ్ హీరోయిన్ కియారా అద్వానీ తొలిసారిగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. లోరియల్ ప్యారిస్ బ్రాండ్ అంబాసిడర్‌లలో ఒకరైన కియారా అద్వానీ కేన్స్‌లో వానిటీ ఫెయిర్ హోస్ట్ చేస్తున్న రెడ్ సీ ఫిల్మ్ ఫౌండేషన్ ఉమెన్ ఇన్ సినిమా గాలా డిన్నర్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. ఈ సందర్భంగా ప్రబల్ గురుంగ్ డిజైన్ చేసిన హై-స్లిట్ గౌనులో మెరిసిపోయింది. సింపుల్ మేకప్, పెద్ద చెవిపోగులతో మరింత ఆకర్షణీయంగా కనిపించింది. అక్కడ ఫొటోషూట్‌కు సంబంధించిన చిన్న వీడియో క్లిప్‌ని కియారా తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.

# బుట్టబొమ్మ భలేఛాన్స్ కొట్టేసింది



ఈ మధ్య అవకాశాలు తగ్గి ఫొటోషూట్లకే పరిమితమైన బుట్టబొమ్మ పూజాహెగ్డే.. ఎట్టకేలకు ఓ క్రేజీ ప్రాజెక్ట్‌ను సొంతం చేసుకుంది. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో తమిళ అగ్రనటుడు సూర్య కథానాయకుడిగా రూపొందుతోన్న 'సూర్య 44' చిత్రంలో కథానాయికగా పూజాహెగ్డేని ఎంపిక చేశారు. తమిళంలో ఇప్పటికే ఆమె మూగముడి, బీస్ట్ సినిమాలు చేసింది. ఇది పూజా నటిస్తున్న మూడో తమిళ సినిమా కావడం విశేషం. పైగా ఇది టాప్‌హీరో సూర్య సినిమా కావడంతో పూజా ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. 'సూర్య నా ఫేవరెట్ హీరో. ఎట్టకేలకు ఆయనతో నటించబోతున్నా. నా ఎదురుచూపులు ఫలించాయి. ఇందులో నాది అద్భుతమైన పాత్ర' అంటూ పోస్ట్ చేసింది పూజాహెగ్డే. జూన్ మొదటివారం అండమాన్ దీవుల్లో ఈ సినిమా షూటింగ్ మొదలుకానుంది. మలయాళం నటుడు జోజు జార్జ్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రాన్ని స్టోన్ బెంచ్ ఫిల్మ్‌తో కలిసి సూర్య 2డి ఎంటర్‌టైన్‌మెంట్స్ భారీగా నిర్మిస్తున్నది. సంతోష్‌నారాయణ్ ఈ సినిమాకు బాణీలు సమకూరుస్తున్నారు.




# ఎవరా ప్రత్యేక వ్యక్తి?..

## ప్రమోషన్‌లో భాగంగానే ఇన్‌స్టాలో ప్రభాస్ పోస్ట్ పెట్టారా?

ఇన్‌స్టాలో అరుదుగా పోస్టులు పెడుతుంటారు ప్రభాస్. తాజాగా ఆయన ఇన్‌స్టాలో పెట్టిన ఓ పోస్ట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 'డార్లింగ్స్.. ఎట్టకేలకు మన జీవితంలోకి ఓ ప్రత్యేక వ్యక్తి రాబోతున్నారు.. వెయిట్ చేయండి..' అని ఇన్‌స్టాలో రాసుకొచ్చారు ప్రభాస్. ఈ పోస్ట్‌ని ఎలా అర్థం చేసుకోవాలో తెలీక అభిమానుల్లో అలజడి మొదలైంది. ప్రభాస్ పెళ్లి ఖాయమైందా? ఆమె ఫొటోను త్వరలో షేర్ చేయబోతున్నారా? అనే ప్రశ్నలు అభిమానుల్లో తలెత్తుతున్నాయి. ప్రత్యేక వ్యక్తి ఎవరంటూ నెటిజన్లు కామెంట్స్ కూడా పెడుతున్నారు. ఈ స్క్రీన్‌షాట్స్ ఎక్స్‌లో వేలాదిగా షేర్స్ అవుతున్నాయి. ఇదిలావుంటే.. ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ' చిత్రంలో కమల్‌హాసన్ ప్రతినాయకుడిగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఆయన లుక్‌ని త్వరలో 'కల్కి' టీమ్ విడుదల చేయనుంది. ఈ ప్రమోషన్‌లో భాగంగానే ప్రభాస్ ఈ పోస్ట్ పెట్టారనేది మరో వెర్షన్. నిజానికూడా కమల్‌హాసన్‌కి ప్రభాస్ పెద్ద ఫ్యాన్. కమల్ తన సినిమాలో భాగం అయినప్పుడు.. 'లెజెండ్రీ యాక్టర్ కమల్‌హాసన్‌తో కలిసి పనిచేస్తున్నాను. నా జీవితంలో శాశ్వతంగా నిలిచుండే క్షణాలివి. ఇది నాకు దక్కిన గౌరవంగా అదృష్టంగా భావిస్తున్నా' అని పోస్ట్ పెట్టారు. ఇప్పుడు ఈ కొత్త పోస్ట్ కూడా ఆయన అభిమాన నటుడు కమల్ కోసమే అనేది ఫిల్మ్ వర్గాల టాక్. మరి ఈ రెండిటిలో నిజం ఏదో!?

# ఘనంగా "సిల్క్ శారీ" సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్.

వాసుదేవ్ రావు, రీవా చౌదరి, ప్రీతి గోస్వామి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "సిల్క్ శారీ". ఈ చిత్రాన్ని చాహత్ బ్యానర్ పై కమలేష్ కుమార్ నిర్మిస్తున్నారు. సరికొత్త రొమాంటిక్ లవ్ స్టోరితో దర్శకుడు టి. నాగేందర్ రూపొందిస్తున్నారు. "సిల్క్ శారీ" సినిమా ఈ నెల 24న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నటుడు మురళీ మోహన్, హీరో శ్రీకాంత్, నటులు శివాజీ రాజా, ఉత్తేజ్ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత కమలేష్ కుమార్ మాట్లాడుతూ – "సిల్క్ శారీ" సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు వచ్చిన పెద్దలు మురళీ మోహన్, హీరో శ్రీకాంత్, నటులు శివాజీ రాజా, ఉత్తేజలకు థ్యాంక్స్ చెబుతున్నా. ఒక మంచి మూవీతో టాలీవుడ్ లోకి నిర్మాతగా అడుగుపెట్టడం సంతోషంగా ఉంది. ఇకపైనా మా చాహత్ బ్యానర్ పై రెగ్యులర్ గా సినిమాలు రూపొందిస్తాం. మీ సపోర్ట్ కావాలని కోరుకుంటున్నా. ఈ నెల 24న థియేటర్స్ లోకి వస్తున్న మా "సిల్క్ శారీ" సినిమాను చూసి ఆదరిస్తారని ఆశిస్తున్నాం. అన్నారు. దర్శకుడు టి.నాగేందర్ మాట్లాడుతూ – "సిల్క్ శారీ" సినిమా టైటిల్ అనౌన్స్ మెంట్ నుంచే అందరి ఇదొక సరికొత్త [illegible] లవ్ స్టోరి. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా రూపొందించాం. హీరో వాసుదేవ్ రావు కెరీర్ లో గుర్తుండిపోయే మూవీ అవుతుంది. ప్రొడ్యూసర్ గా కమలేష్ గారు ఎంతో సపోర్ట్ చేశారు. మా టీమ్ సహకారంతో సినిమాను ఈ నెల 24న గ్రాండ్ రిలీజ్ కు తీసుకొస్తున్నాం. థియేటర్స్ కు వచ్చి మా మూవీని చూసి సక్సెస్ చేయాలని కోరుతున్నా. అన్నారు. హీరో వాసుదేవ్ రావు మాట్లాడుతూ – హీరో శ్రీకాంత్ గారు మా ఈవెంట్ కు రావడం హ్యాపీగా ఉంది. ఆయన నేను కలిసి ఖడ్గం సినిమాలో నటించాం. ఆ సినిమా నాకు నటుడిగా మంచి గుర్తింపు తీసుకొచ్చింది. ఆయన గెస్ట్ గా వచ్చి బ్లెస్ చేసిన మా "సిల్క్ శారీ" సినిమా కూడా మంచి ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నా. నాకు ఈ సినిమాతో మంచి అవకాశం ఇచ్చిన నిర్మాత కమలేష్, దర్శకుడు నాగేందర్ కు థ్యాంక్స్ చెబుతున్నా. అన్నారు. హీరోయిన్ రీవా చౌదరి మాట్లాడుతూ – "సిల్క్ శారీ" సినిమాతో మీ ముందుకు హీరోయిన్ గా వస్తుండటం సంతోషంగా ఉంది. ఈ సినిమాలో నాకు పర్ ఫార్మెన్స్ కు స్కోప్ ఉన్న మంచి క్యారెక్టర్ ఇచ్చారు డైరెక్టర్ గారు. ఆయనకు, ప్రొడ్యూసర్ గారికి థ్యాంక్స్. రొమాంటిక్ లవ్ స్టోరీస్ కు ఎప్పుడూ మీ ఆదరణ ఉంటుంది. అలాగే మా "సిల్క్ శారీ" సినిమాను కూడా ఆదరిస్తారని ఆశిస్తున్నా. అన్నారు. హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ – "సిల్క్ శారీ" సినిమా పోస్టర్స్, టీజర్, ట్రైలర్ చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. వాసుదేవ్ కు ఈ సినిమా మంచి విజయాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నా. కొత్తగా ప్రయత్నం చేసే ప్రతి సినిమాకు మన తెలుగు ఆడియెన్స్ సపోర్ట్ ఉంటుంది. అది చిన్న సినిమా అయినా పెద్ద విజయాన్ని అందిస్తారు. ఈ సినిమాకు కూడా అలాంటి సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా. దర్శకుడు నాగేందర్, నిర్మాత కమలేష్, ఇతర టీమ్ కు ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు.






# ఎన్టీఆర్, ప్రశాంత్‌నీల్ సినిమాపేరు అదేనా?

ఎన్టీఆర్, ప్రశాంత్‌నీల్ కాంబినేషన్ ప్రకటన వచ్చినప్పట్నుంచీ ఈ సినిమా అప్‌డేట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఓ వైపు ఎన్టీయార్ దేవర, వార్ 2 సినిమాలతో బిజీగా ఉంటే, మరోవైపు ప్రశాంత్‌నీల్ 'సలార్2 సౌర్యాంగపర్వం' పనుల్లో తీరికలేకుండా ఉన్నారు. వీరు ప్రస్తుతం చేస్తున్న ప్రాజెక్టులు పూర్తయితేగానీ, వీరు కలిసి పనిచేసే పరిస్థితి లేదు. అయితే.. సోషల్‌మీడియాలో వీరి సినిమాపై ఓ వార్త ప్రస్తుతం హల్‌చల్ చేస్తున్నది.



# మోడీ వల... జనం గిలగిల!



**డెస్క్,నేటిధాత్రి:**
సార్వత్రిక ఎన్నికలు కీలక దశకు చేరుకున్నాయి. మరో మూడు విడతల్లో ఎన్నికల ప్రహసనం ముగియ నుంది. ప్రచారంలో నేతలు పరస్పర ఆరోపణలు, నిందలు వేసుకుంటున్నారు. కానీ ఎక్కడా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ జరగడం లేదు. అధికార బిజెపి ఈ విషయంలో ముందున్నది. ఎక్కడా పెరుగుతున్న ధరల గురించి గానీ, నిరుద్యోగం, జిఎస్టీ భారం తదితర అంశాలను ప్రస్తావించడం లేదు. ప్రభుత్వరంగ సంస్థ అమ్మకాలపైనా ఇప్పుడు మాట్లాడడం లేదు. అందరినీ వంచించి, కాంగ్రెస్‌ను తిడుతూ మోడీ ద్వయం కాలక్షేప ప్రచారాలు చేస్తున్నారు. వారి ప్రచారానికి ప్రజలు ఓట్లేస్తారు. మోడీ హ్యాట్రిక్ సాధిస్తారు. కానీ మోడీ గెలిచినా..ఓడేది మాత్రం ప్రజలే అని గుర్తించాలి. ఈ క్రమంలో గతంలో స్విస్ బ్యాంక్‌లో దాచిన నల్లడబ్బు ను తెచ్చి ప్రజల అకౌంట్లలో వేస్తామని అన్నారు. ఏటా కోటి ఉద్యోగాలని అన్నారు.అలాగే ధరలను అదుపు చేస్తామని అన్నారు. అలాగే రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసి, వ్యవసాయాన్ని పండగ చేస్తామని అన్నారు. ఇవేవీ అమలు కాలేదు. అడిగితే సమాధానం లేదు. అయినా ప్రజలు అడగలేక పోతున్నారు. తాజాగా మోడీ మరో ప్రకటన చేశారు. అవినీతి కేసులకు సంబంధించి ఈడీ స్వాధీనం చేసుకున్న నోట్ల కట్టలపై ప్రధాన మంత్రి మోడి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ సొమ్మంతా పేదలకే పంచిపెడతామన్నారు. గత ప్రభుత్వాల హయాంలో కొందరు వ్యక్తులు అధికార బలంతో తమ పదవులను దుర్వినియోగం చేసి పేదల సొమ్మును దోచుకున్నారని ఆరోపించారు. ఆ డబ్బంతా తిరిగి వారికి చెందాలని కోరుకుంటున్నానన్నారు. ఇందుకోసం న్యాయబృందం సలహా కోరుతామన్నారు. చట్టపరంగా మార్పులు చేయాల్సి వస్తే దానికీ వెనుకాడబోమని స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థ స్వాధీనం చేసుకున్న సొత్తును ఏం చేయాలో సలహా ఇవ్వాలని, ఇప్పటికే న్యాయవ్యవస్థను కోరామని ప్రధాని వెల్లడించారు. నిజంగా ఇంతకన్నా వంచన మరోటి ఉంటుందా..నిజానికి ఇది పట్టుబడ్డ డబ్బు. ప్రభుత్వానికి ప్రజలు రక్తం చిందించి జిఎస్టీ రూపంలో కడుతున్న డబ్బు గురించి మాట్లాడడం లేదు. మోడీ నిర్ణయాల కారణంగా నిర్మాణ రంగం కుదేలయ్యింది. హైదరాబాద్ లాంటి నగరాల్లో ఒక్క ఫ్లాట్ కొనాలంటే కోటి రూపాయలు కావాలి. దానికి 5శాతం జిఎస్టీ అంటే 5 లక్షలు కట్టాలి. స్టీలు, సిమెంట్ ధరలు ఆకాశం వైపు దూసుకుని వెళుతున్నా అడ్డుకోవడం లేదు. కందిపప్పు 175 రూపాయాలకు కిలో అయ్యింది. పెసరపప్పు 150గా ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే ధరలు దాడులు చేస్తున్నారు. అయినా ఈ విషయాలను ప్రధాని ఎక్కడా ప్రస్తావించడం లేదు. ధరలను అదుపుచేసే పనితనది కాదన్నట్లుగా పాలన సాగించారు. పదేళ్లుగా ధరలదాడితో సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. ఇలా ధరలదాడిని అరికట్టకుండా..ఇడి డబ్బులను పంచిపెడతానని కొత్తగా మభ్య పెట్టడం దారుణం కాక మరోటి కాదు. ఇవన్నీ చేయకుండానే మూడోసారి గెలుపు తమదేనని కోరుకుంటున్నారు. . 400 సీట్లు గెలుస్తామని ప్రజలే తమలో విశ్వాసం నింపారనీ.. వాళ్ల దృక్పథం తనకు తెలుసునన్నారు. 2019 ఎన్నికల నుంచే తమ కూటమికి 400 స్థానాల మెజార్టీ ఉందని చెప్పారు. ఈసారి 400 మార్క్ దాటాలని తమ నేతలకు చెప్పాం అని మోడి వివరిస్తున్నారు. ఇకపోతే సార్వత్రిక ఎన్నికల సమరం కీలక దశకు చేరుకున్న క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయన హోదాను సైతం మరిచి యాట్లాడుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, ఎస్పీతో కూడిన విపక్ష ఇండియా ఫోరం గెలిస్తే అయోధ్యలో రామమందిరాన్ని బుల్డోజర్‌లతో కూల్చివేస్తారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. గతంలో బిజెపి అగ్రనేతలు వాజ్‌పేయ్, అద్వానీలు ఇలా దిగజారి ఎప్పుడూ మాట్లాడలేదు. ఓట్ల కోసం మోడీ పడుతున్న తాపత్రాయనికి ఇది పరాకాష్టగా చూడాలి.
'ఇండియా' కూటమి విజయం సాధిస్తే అయోధ్య రాముడు మళ్లీ టెంట్‌లోకి మారతాడని ఆరోపించారు. ఇలాంటి ప్రచారాలు అవసరమా అన్నది ప్రజలు ఆలోచించాలి. కరోనా అనంతరం ప్రజల బాధలు వర్ణనాతీతంగా ఉన్నా మోడీ పట్టించుకోవడం లేదు. మోడీ చాయ్ అమ్మిండన్న వాదనే తప్ప ఆయనకు సామాన్యుల కష్టాలు పట్టడం లేదు. పెట్రో ధరలతో దాడి చేస్తూ మోడీ సుద్దులు పలుకుతున్నారు. పెట్రో ధరలతో అన్ని రకాల ధరలు పెరిగి సామాన్యులు బతకడం భారంగా మారింది. ప్రజలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నా.. మోడీ తీరులో చలనం రావడం లేదు బిజెపి అధికారంలోకి వస్తే మార్పు వస్తుందనుకుంటే పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డ చందంగా మోడీ, అమిత్ షాల ద్వయం పాలన సాగుతోంది. బిజెపిలో పెద్దరికం లేకుండా చేసి నిరంకుశ పాలనతో భారత్‌ను ఆర్థికంగా అధోగతి పాల్జేస్తున్న తీరు క్షంతవ్యం కాదు. ఇకపోతే ఏ పన్ను విధించినా అది నేరుగా ప్రజలపైనే పడుతుందని, దానివల్ల ప్రజలు ఎంతగా ఇబ్బంది పడుతున్నారో అని గుర్తించకుండా కేవలం జిఎస్టీ పరమౌషధం అన్న విధంగా ప్రచారం చేస్తూ వచ్చి ప్రజల నడ్డి విరిచారు. భారతదేశంలాంటి దేశంలో 18శాతం జిఎస్టీ అవసరమా అన్న ఆలోచన చేయడం లేదు. కేవలం 5శాతం సరిపోతుందని, అప్పుడు ఎక్కువ మంది జిఎస్టీ పరిధిలోకి వచ్చే అవకాశాలు పెరుగు తాయని, ఆర్థిక నిపుణులు మొత్తుకుంటున్నా పట్టించుకోని మోడీ సర్కార్, జిఎస్టీ గురించి చంకలు గుద్దుకుంటే సరిపోదు. అతిపెద్ద ఆర్థిక సంస్కరణ అంటున్న ప్రధాని మోడీ దివంగత ప్రధాని పివి నరసింహా రావు ఆర్థిక సంస్కరణలతో పోల్చుకోవాలి. ఆయన చేపట్టిన సంస్కరణలు ప్రజలకు ఎలా చేరగలిగాయో ఆలోచన చేయాలి. పివికి భారతరత్న ఇచ్చామని చెప్పుకోవడం కన్నా ఆయన ఆచరించిన ఆర్థిక విధానాలను అనుసరించాలి. ఇబ్బడి ముబ్బడిగా పన్నులు వసూలు చేసి ఓటుబ్యాంకు కోసం పథకాలు ప్రకటించి వాటికి ఖర్చు చేయడం మంచిది కాదు. మోడీ తన చౌకబారు విమర్శలను మానాలి. హుందాగా మాట్లాడాలి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించాలి. ప్రజలు ఏం కోరుకుంటున్నారో అదే చర్చ చేయాలి. ధరల అదుపునకు తీసుకోబోయే చర్యల గురించి ఎన్నికల్లో మాట్లాడాలి. ప్రజల అభిప్రాయాలకు విలువ ఇవ్వాలి. అది జరగనంతకాలం మోడీ హ్యాట్రిక్ సాధించినా ..ప్రజలు మాత్రం జీవితంలో ఓడిపోతారని గుర్తించాలి.

# ఉచిత పథకాలపై పునరాలోచన చేయాలి




**▸▸ఉపాధిని నిర్మాణాత్మక రంగానికి జోడించాలి**

**▸▸జిఎస్టీ స్లాబులపై పునరాలోచన చేయాలి**

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
వివిధ ఉచిత పథకాలను పునరాలోచన చేయాలి. ఉపాధి హామీ వల్ల వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. వాటి కారణంగా గ్రామాల్లో ఆర్థిక వ్యవస్థ చితికి పోయింది. పనిచేయకున్నా కూలి వస్తోందన్న ధీమాతో ఇతరత్రా కూలీలకు వెళ్లడం లేదు. దీనిని నిర్మాణాత్మక పనులకు అనుసంధానం చేయడం ద్వారా ఆస్తులను సృష్టించే పథరకంగా మార్చాలి. విద్య,వైద్య రంగాలు, కమ్యూనికేషన్, రోడ్లు రవాణా రంగం అభివృద్ధి చేసి, ప్రజలు స్వయం సమృద్ధి సాగించేలా పాలన సాగించాలన్న ఆలోచన చేయడం లేదు. వనరులను ఉపయోగించి దేశాన్ని ఆర్థికంగగా బలోపతేం చేయాలన్న సంకల్పం కానరావడం లేదు. రాష్ట్రాలు కూడా ప్రజాకర్షక పథకాలతో డబ్బుల పందేరం చేయడం ద్వారా..ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంలో కట్టిన డబ్బులు వృధా అవుతున్నాయి. ఇలాంటి దుబారా పథకాలపై కేంద్రం అజమాయిషీలో నియంత్రణ ఉండాలి. పండగలు, పబ్బాలు, కులాలు,మతాల పేరుతో డబ్బులను విచ్చలవిడిగా ఖర్చు చేయకుండా, కేవలం అభివృద్ధి పథకాలకు మాత్రమే ఖర్చు చేయగలగాలి. జిఎస్టీ ఆమోదించినప్పుడే వ్యక్తం అయిన అభ్యంతరాలను గమనించి పెద్దమొత్తంలో పన్నుల విధింపును భారంగా గుర్తించి ఆలోచన చేసివుంటే బాగుండేది. తొలుత వసూళ్లకు అలవాటు పడి ,ఇప్పుడు జిఎస్టీ తగ్గింపు వల్ల నష్టం వస్తోందని ప్రకటించడం కేవలం వ్యాపార ధోరణి తప్ప మరోటి కాదు. ఇలాంటి నిర్ణయాలు తీసుకునేముందు నిపుణులతో చర్చించాలి. ఇలా చెబుతూ పోతే జిఎస్టీ ధరాఘాతాలపై పుస్తకాలే రాయొచ్చు. అయితే జిఎస్టీ అమలు కోసం తొందరపాటు ప్రదర్శించిన సమయంలోనే దీనిపై సవాలక్ష అనుమానాలు, అభ్యంతరాలు ఉన్నాయని విపక్షాలు గగ్గోలు పెడుతున్నా, వ్యాపారులు ఆందోళన చేస్తున్నా తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నచందంగా మోడీ సర్కార్ దూకుడుగా అమలు చేసింది. అనేక అంశాలపై ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా అభ్యంతరాలు వ్యక్తం చేసినా అవి చెల్లుబాటు కాలేదు. జీఎస్‌టీకి అమలుకు కేంద్రం వ్యవహరిస్తున్న తీరే తమను ఆందోళనకు గురిచేస్తోందని పలు రాష్ట్రాలు చెప్పినా ఫలితం లేకుండా పోయింది.కేవలం వ్యాపార ధోరణితో తీసుకున్న నిర్ణయం తప్ప పాలనా సంస్కరణ అనడానికి లేకుండా చేశారు. నేటికీ వ్యాపారుల్లో ముఖ్యంగా చిన్న, మధ్య తరహా వర్తకులు ఆందోళన చెందుతున్నా పట్టించుకోవడం లేదు. చివరకు చేనేత లాంటి రంగాలపైనా జిఎస్టీ వేయడం దారుణం కాక మరోటి కాదు. నోట్లరద్దు సమయంలో వ్యవహరించిన తొందరపా టునే ఇక్కడా ప్రదర్శిస్తున్నారు. దుష్పరిణా మాలు వస్తున్నా సరిదిద్దుకోవడం లేదు. జిఎస్టిపై చిన్న, మధ్యతరగతి వ్యాపారులు ఆందోళనతో ఉన్నారు. అభ్యంతరాలకు అవకాశం ఇవ్వకుండా ఒకే దేశం ఒకే పన్ను విధానం అంటూ అమలులోకి తీసు కుని వచ్చాక గానీ ప్రజలకు జిఎస్టీ అంటే ఏమిటో తెలిసింది. ఏకీకృత పన్ను విధా నం అమల్లోకి వచ్చిందే తప్ప ఆర్థిక సంస్కం˘ణలు అనడానికి వీల్లేకుండా చేసింది. ఇలాంటి పాలకులు చేస్తున్న విన్యాసాలకు ప్రజలు బలవుతున్నారు. కరోనా తరవాత ప్రజలు ఆర్థికంగా కుంగిపోయారు. చేయడానికి పనులు లేక బతుకీడుస్తున్నారు. చాయ్ అమ్మిన వారికి సామాన్యుల కష్టాలు తెలుస్తాయని అంటారు. కానీ డబ్బున్న వాడికి ఊడిగం ఎలా చేయాలో మన నేతలు చేసి చూపిస్తున్నారు. ఇప్పటికైనా మోడీ మళ్లీ అధికారంలోకి వస్తే ఆయా రంగాలపై సమీక్షించుకోవాల్సి ఉంటుంది.

# టీఎస్ఎప్‌సెట్ ఫలితాలు విడుదల



**➤అగ్రికల్చర్, ఫార్మసీలో 88.25శాతం బాలురు**
**➤90.18శాతం బాలికల ఉత్తీర్ణత**
**➤ఇంజినీరింగ్‌లో 74 38శాతం బాలురు,**
**➤75.85శాతం బాలికల ఉత్తీర్ణత**
**➤ర్యాంకులను ఎగురేసుకు పోయిన ఎపి విద్యార్థులు**

**హైదరాబాద్,నేటిధాత్రి:**
టీఎస్ఎప్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. జేఎన్‌టీయూ హైదరాబాద్‌లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఈ ఫలితాలను విడుదల చేశారు. ఎప్‌సెట్ పరీక్ష లు రాసిన అభ్యర్థులు తమ ఫలితాలకు సంబంధించిన ర్యాంకు కార్డులను టీఎస్ఎప్‌సెట్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ నెల 7 నుంచి 11 వరకు జరిగిన ఈఏపీసెట్ (ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ) పరీక్షలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సుమారు 3.35 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. అగ్రికల్చర్, ఫార్మసీలో 88.25శాతం బాలురు, 90.18శాతం బాలికలు ఉత్తీర్ణత సాధించారు. ఇంజనీరింగ్‌లో 74 38శాతం బాలురు, 75.85శాతం బాలికలు ఉత్తిర్ణత సాధించారు. రెండు విభాగాల్లోనూ బాలురే టాప్‌లో ఉన్నారు. తెలంగాణలో ఇదే మొదటి ఈఏపీసెట్. కాగా, ఈ పరీక్షకు అగ్రికల్చర్ , ఫార్మ విభాగాలకు 91,633 మంది విద్యార్థులు హాజరవగా.. వీరి శాతం 91.24 శాతం ఉంది. ఇంజనీరింగ్ విభాగంలో 2,40,618 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తంగా మొత్తం ఈఏపీసెట్ కి 3,32,251 మంది విద్యార్థులు హాజరయ్యారు.టీఎస్ఎప్‌సెట్ ఫలితాల్లో ఇంజనీరింగ్ విభాగంలో తొలి 9 ర్యాంకులను అబ్బాయిలు కైవసం చేసుకున్నారు. ఇందులో మొదటి రెండు ర్యాంకులు ఏపీ విద్యార్థులు సాధించారు. టాప్ 10 ర్యాంక్‌లో ఒక్క అమ్మాయి మాత్రమే నిలిచింది. ఇంజనీరింగ్ విభాగంలో ఫస్ట్ ర్యాంక్ సతివాడ జ్యోతిరాదిత్య – శ్రీకాకుళం, రెండవ ర్యాంక్ గొల్ల లేఖ హర్ష – కర్నూల్, మూడవ ర్యాంక్ రిషి శేఖర్ శుక్ల సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో టాప్ టెన్‌లో ఒక్క అమ్మాయి మాత్రమే నిలిచింది. ధనుకొండ శ్రీనిధి – విజయనగరం,10వ ర్యాంక్ సాధించింది. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్ లింబాద్రి ఫలితాలను విడుదల చేశారు. ఫలితాల వెల్లడి సందర్భంగా విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ.. గతేడాది వరకు ఎంసెట్ పేరు మీద పరీక్షలు నిర్వహించామని, ఈసారి ఎంసెట్ పేరును మార్చి ఎప్‌సెట్‌ను మొదటి సారిగా నిర్వహించామని తెలిపారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు 1,00,432 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. 91,633 మంది 91.24 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇక ఇంజినీరింగ్ విభాగానికి 2,54750 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 2,40,618 మంది 94.45 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని ఆయన తెలిపారు.
ఈ సందర్భంగా ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి మాట్లాడుతూ.. ఈఏపీసెట్ రాసిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. గత పదేళ్లలో ఎన్నడూ లేనంతగా ఈసారి పరీక్షలకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామని, పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. గతంలో ఒక్కో షిఫ్ట్ లో 25 వేల మంది మాత్రమే పరీక్ష రాసేవారు. ఈసారి ఒక్కో షిఫ్ట్‌లో 50వేల మంది పరీక్ష రాసినట్లు ఆయన వెల్లడించారు. ఫలితాలు చూసి విద్యార్థులు ఆందోళన చెందవద్దని సూచించారు. త్వరలోనే కౌన్సెలింగ్ షెడ్యూలును విడుదల చేస్తానమని లింబాద్రి తెలిపారు. ఇంజినీరింగ్, అగ్రి రెండు స్ట్రీమ్‌లలోనూ ఏపీ విద్యార్థులదే మొదటి ర్యాంకు సాధించారు. ఇక ఎంసెట్ ఫలితాల్లో మొదటి రెండు ర్యాంకులు ఏపీ విద్యార్థులకే రావడం విశేషం.

# గృహనిర్మాణ రంగానికి గడ్డుకాలం

**▸▸ప్రభుత్వం తీరుతో కోలుకోని నిర్మాణరంగం**

**▸▸సామాన్యులకు దూరంగా ప్రభుత్వ నిర్ణయాలు**



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
కేంద్రం జిఎస్టీపై తీసుకుంటున్న కఠిన చర్యల కారణంగా నిర్మాణరంగం పూర్తిగా సంక్షోభంలో పడింది. సామాన్యులు అసలు ఇల్లు కొనాలన్న ఆలోచనలో లేరు. ప్రభుత్వాలు కట్టించే ఇంటి కోసం ఎదురు చూస్తున్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో డబుల్ ఇళ్లకు డిమాండ్ పెరిగింది. నిర్మాణరంగానికి అత్యంత కీలకమైన సిమెంటు, స్టీల్, పెయింట్లను మాత్రం విలాస వస్తువుల జాబితాలో ఉంచడం వల్ల నిర్మాణ రంగం కుదేలయ్యింది. సామాన్యులు ఇంటిని కట్టుకునే అవకాశం లేకుండా చేశారు. అలాగే ఇప్పుడు తెలంగాణలో భూమలు ధరలు పెంచడం, రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు కూడా మరింత భారం కాబోతున్నది. ధరాఘాతం కారణంగా కొనుగోలు శక్తి నశించింది. అందువల్ల పేదలు తమకు కూడా ఓ ఇల్లు కావాలసి సర్కార్ వైపు చూస్తున్నారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్లకోసం ఆశపడుతున్నారు. సొంత జాగా ఉన్న వారికి ఐదులక్షల సాయం ప్రకటించిన సిఎం రేవంత్ రెడ్డి దానిని పెంచుతారేమో అన్న ఆశలో ప్రజలు ఉన్నారు. ఎపిలోనూ జగనన్న కాలనీలతో హడావిడి జరిగింది. గృహనిర్మాణ రంగానికి పెద్ద ఎత్తున ప్రాధాన్యం ఇస్తే తప్ప సామాన్యుల ఇంటికల నెరవేరదని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. సిమెంట్, స్టీలు, గృహసంబంధ వస్తువులపై జిఎస్టీ 18 శాతం జిఎస్టీ కారణంగా వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. హైదరాబాద్ లాంటి నగరంలో కోటి లేనిదే ఓ డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ రావడం లేదు. పేదలు, మధ్యతరగతి వారికి గృహ నిర్మాణం భారం అయ్యిందన్న ఆందోళనలను జిఎస్టీ మండలి పక్కన పెట్టింది. పన్ను అధికమయితే నల్లబజారు బెడద కూడా పెరుగుతుందని వస్తున్న ఆందోళనలను పట్టించుకోవడం లేదు. భవన నిర్మాణ రంగ వస్తువులపై తలకు మించిన పన్ను వేయడం వల్ల దాని భారం నేరుగా ప్రజలపై పడుతుంది. ఇల్లు కొనుక్కోవాలన్న తపనలో ఉన్న వారికి మరింత భారం అవుతోంది. పన్ను చెల్లింపు విధానాన్ని మరింత సరళతరం చేయాలని, జీఎస్టీ నెట్‌వర్క్‌లో ఉన్న ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నా పట్టించుకోకుండా పెడ ధోరణిలోనే ముందుకు సాగడం కారణంగా విపరీత పరిణామాలు చోటుచేసుకోనున్నాయి. పెట్రోలు, డీజిల్, సహజవాయువు, విమాన ఇంధనం, ముడి చమురును కూడా జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని ప్రజలతో పాటు పార్టీలు కూడా కోరుతున్నారు. పెట్రోలియం ఉత్పత్తులను, ఆల్కహాల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకుని రావాలని ఎప్పటి నుంచో కోరుతున్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రత్యేక విధానం ఉండాలని అభిప్రాయడుతున్నారు. ప్రస్తుతం ప్రతి నెలా మూడు రకాల రిటర్నులు సమర్పించే బదులు, మూడు నెలలకు ఒకసారి సమర్పిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడ్డారు. అయితే గృహనిర్మాణం పై పన్నులు తగ్గించకపోవడం సరికాదు. దీనిపై తక్షణం పునరాలోచన చేయాలి. దీనిపై ఆదాయాన్ని ఆశించడంతో గృహనిర్మాణ రంగం కుదేలు అవుతోంది. ఇకపోతే చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై భారం మోపకూడదని, అసంఘటిత రంగాన్ని తొక్కిపెట్టకూడదని పలువురు పేర్కొంటున్నారు. నిర్మాణరంగంతో పాటు, అనుబంధ రంగాల్లో 5శాతం పన్ను మాత్రమే ఉంటే సామాన్యులకు మేలుకలుగుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయితే ఇప్పటికైనా ఇలాంటి వస్తువులపై పన్ను భారం తగ్గించకుంటే దేశంలో గృహనిర్మాణ రంగం కేవంల పెద్దలకు మాత్రమే ప్రత్యేకమని చెప్పుకోవాల్సి వస్తుంది. జీఎస్టీ మండలి చేసిన సిఫార్సులు మన పౌరులకు మరింత మేలు చేస్తాయన్న వాదననుంచి కేంద్రం బయట పడాలి. జీఎస్టీని బలోపేతం చేస్తాయి. కేంద్రం అహంకారాన్ని విడిచిపెట్టి తప్పు దిద్దుకోవాలని, దేశ ప్రజలు చెబుతున్న విషయాన్ని వినాలి. ప్రభుత్వం చిన్న మధ్య తరహా వ్యాపారాల వెన్ను విరిచిందని, లక్షలాది ఉద్యోగాలను పోగొట్టిందని తాజా గణాంకాలు చెబుతున్నాయి. సర్వమంత్రం అయిన జిఎస్టీ ఓ రకంగా ప్రజల నిత్య జీవితాల్లో చీకట్లు నింపుతోందని ఎంత తొందరగా గుర్తిస్తే అంతమంచిది.

# మేడిగడ్డ రిపేర్లలో ఆలస్యంగా నిర్ణయం

**వర్షాకాలం ముంచుకొస్తున్న వేళ సమయం వృధా**



**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఎన్నికలతో పాటు, కొంత ఉదాసీనత కారణంగా మేడిగడ్డ వద్ద రోణ చర్యలకు ఆలస్యంగా అయినా నిర్నయం తీసుకున్నారు. ఈయేడు త్వరగా రుతుపవనాలు వస్తాయని అంటున్నారు. మరో పక్షం రోజులే ఇందుకు గడువు ఉంది. వర్షాలకు ముందే మరమ్మత్తులు చేస్తేనే నీటిని ఎత్తి పోయడానికి అవకాశం ఉంటుంది. ఈ పదిహేను రోజుల్లో ఇది పూర్తవుతుందా అన్నదే అనుమానం. వర్షాకాలంలో మేడిగడ్డ బరాజ్ వద్ద చేపట్టాల్సిన రక్షణచర్యలపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) నిపుణుల కమిటీ చేసిన మధ్యంతర సిఫారసులకు సంబంధించిన పనులను ఎల్అండ్‌టీ సంస్థ ప్రారంభించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల రక్షణకు చేపట్టాల్సిన సత్వర పనులపై ఇరిగేషన్‌శాఖ ప్రత్యేక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు తాజాగా ఈఎన్సీ జనరల్, ఈఎన్సీ (ఓఅండ్ఎం), సీఈ (సీడీవో), రామగుండం సీఈతో కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటయిన జ్యుడీషియరీ కమిషన్‌కు ఇప్పటివరకు 3 ఫిర్యాదులు మాత్రమే అందాయి. ప్రాజెక్టుపై సలహాలు, సూచనలు, ఫిర్యాదులను స్వీకరించేందుకు కమిషన్ ప్రత్యేకంగా బాక్సులను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 31 వరకు ఈ పక్రియ కొనసాగనుంది. ఫిర్యాదులు చేసేవారెవరైనా సరే సాక్ష్యాలతో అఫిడవిట్‌ను దాఖలు చేయాల్సి ఉంటుందని కమిషన్ స్పష్టం చేసింది. దీంతో ఫిర్యాదులు ఎక్కువగా రాలేదని తెలిసింది. కాగా కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ జూన్ 6న రాష్ట్రానికి రానున్నారని సమాచారం.ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను గడువులోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులకు రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జా ఆదేశాలు జారీ చేశారు. పనుల నిర్వహణలో ఎదురయ్యే సాంకేతిక సవాళ్లపై ఇప్పటికే ప్రత్యేకంగా కమిటీని వేయగా నివేదికను సైతం సమర్పించింది. ఈ నేపథ్యంలో మరోసారి ఎస్ఎల్‌బీసీ పనుల ప్రారంభంపై ఇరిగేషన్ సెక్రటరీ శుక్రవారం నిర్మాణ ఏజెన్సీలు, ఇంజినీర్ అధికారులతో చర్చించారు. బరాజ్‌లోని బ్లాక్‌–7లో 8 గేట్లను ఎత్తివేసేందుకు చర్యలు చేపట్టింది. వరద ప్రవాహాలకు అడ్డంకులు లేకుండా చూడాలని, అందుకు గేట్లను పూర్తిగా తెరచి ఉంచాలని,ఆటంకంగా మారిన ఇసుకమేటలు, రాళ్లను తొలగించాలని ఎన్‌డీఎస్ఏ కమిటీ సూచించింది. అందుకు సంబంధించిన పనులను చేట్టాలని బరాజ్ నిర్మాణ ఏజెన్సీకి ఇరిగేషన్ శాఖ ఇటీవలనే ఆదేశాలను జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఏజెన్సీ మొత్తం 8 గేట్లలో ఇప్పటికే ఒక గేటును ఎత్తి పెట్టింది. మరో 2 మినహా మిగతా గేట్లను సైతం సాంకేతిక ఇబ్బందులు లేకుండానే ఎత్తే అవకాశముందని ఎల్అండ్‌టీ అధికారులు వెల్లడిస్తున్నారు. పగుళ్లు ఏర్పడిన 20వ పిల్లర్, దానిపక్కన ఉన్న పిల్లర్ గేట్లను ఎత్తడంలోనే జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని అభిప్రాయపడుతున్నది. బరాజ్‌కు దిగువన, ఎగువన పేరుకుపోయిన ఇసుక మేటలను తొలగిస్తున్నది. రాఫ్ట్ కింద ఉన్న రంధ్రాలను ఇసుక, సిమెంట్‌తో గ్రౌటింగ్ చేసేందుకు, షీట్ ఫైల్స్‌ను వేసేందుకు సైతం సంసిద్ధమైంది.

# ప్రజ్వల్ కేసులో నోరు విప్పిన దేవేగౌడ

**▸▸ఈ కేసులో ఉన్న ఇతరులు కూడా శిక్షార్హులే ▸▸ఎవరు దోషులైనా తప్పించుకోరాదని వ్యాఖ్య**



**బెంగళూరు,నేటిధాత్రి:**
మనవడు, హాసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ వీడియోల వ్యవహారంలో జేడీఎస్ అధినేత దేవెగౌడ మొదటిసారి స్పందించారు. ఈ కేసు నుంచి ఎవరూ తప్పించుకోకూడదన్నారు. ఇందులో చాలా మందికి ప్రమేయం ఉందని, వారిని కూడా వదిలిపెట్టకూడదని వ్యాఖ్యానించారు. ఈ మేరకు జాతీయ మీడియాతో మాట్లాడారు. 'ప్రజ్వల్ ప్రస్తుతం దేశంలో లేడు. చట్టప్రకారం చర్యలు ఉండాలని ఇప్పటికే హెచ్‌డీ కుమారస్వామి చెప్పాడు. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఇతర వ్యక్తుల పేర్లు చెప్పను కానీ.. వారిపై కూడా చర్యలు ఉండాలని దేవెగౌడ అన్నారు. ఇదిలా ఉంటే.. ప్రజ్వల్‌తో తనకు ఎలాంటి కాంటాక్ట్ లేదని కుమారస్వామి చెప్పారు. కర్ణాటకలో ఉన్న సమయంలో కూడా టచ్‌లో లేనన్నారు. అతడి వెంట పరిగెత్తాలా ఏంటని ప్రశ్నించారు. మరోపక్క, కిడ్నాప్ కేసుకు సంబంధించి కర్ణాటక మాజీ మంత్రి, ప్రజ్వల్ తండ్రి హెచ్‌డీ రేవణ్ణకు ఇటీవల బెయిల్ వచ్చింది. తనయుడి లైంగిక దౌర్జన్యం ఆరోపణలకు సంబంధించి బాధిత మహిళను అపహరించిన కేసులో మే 4న ఆయన్ను ప్రత్యేక దర్యాప్తు బృందం అరెస్టు చేసింది. అరెస్టు సమయంలో ఆయన అధికారులకు సహకరించలేదు. తన తండ్రి, మాజీ ప్రధాని దేవెగౌడ నివాసంలో ఉన్న ఆయనను అరెస్టు చేసేందుకు అధికారులు రాగా.. సాయంత్రం 5.17 గంటల నుంచి 6.50 గంటల వరకు సరైన సమయం కాదని, ఇంట్లో తలుపు వేసుకుని కూర్చున్నారు. సాయంత్రం 6.50 తర్వాత ఆయనే తలుపు తీసి, సిట్ అధికారుల ముందు లొంగిపోవడం గమనార్హం. ఇక, ప్రజ్వల్‌ను స్వదేశానికి తీసుకువచ్చే ప్రయత్నాలు మాత్రం ఫలించలేదు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999